U6569
569
Cp 03 C 156 C

తులసిదళం, తులసి -

క్షుద్ర, కాల్పనిక సాహిత్యం

(విమర్శనాత్మక సమీక్ష)

06569
1898
A C
894.827
S96
1898
A C

సమీక్షకుడు :

ఎ. సూర్యనారాయణ

Blank Page

ి ఫ 03 C 156

తులసిదళం, తులసి

క్షుద్ర, కాల్పనిక సాహిత్యం

(విమర్శనాత్మక సమీక్ష)

సమీక్షకుడు :

ఎ. సూర్యనారాయణ

డిస్ట్రిబ్యూటర్స్ :

రామకృష్ణ అండ్ బ్రదర్స్

40/393-5, పార్క్‌రోడ్డు,

కర్నూలు - 518 001

సర్వహక్కులు సమీక్షకుడివే

ప్రథమ ముద్రణ : మే 1983

ప్రతులు : 1,000

వెల : రూ॥ 3-00

ముద్రణ :

శ్రీ భ్రమరాంభ మల్లికార్జున ప్రెస్,

బుధవారపేట, కర్నూలు-518 002

నా మాట

ఈ పుస్తకాన్ని విడుదల చేయడానికి ముఖ్యంగా యండమూరి వీరేంద్రనాథ్ రచనలైన తులసివళయం, తులసి బుషి పుస్తకాల చలవే అని చెప్పక తప్పదు. ఈ రచనలు లేకపోతే ఈ పుస్తకం అవసరం ఉండేది కాదు. నేను మీ ముందుకు పుస్తక రూపంలో రావలసిన కూడా ఉండేది కాదు. ఈ పుస్తకంలో రచయిత వీరేంద్రనాథ్ వాక్యాలు కొన్ని యథాతథంగా తీసుకోవడం జరిగింది. నా వాదనలకు బలం కోసమే వాటిని తీసుకోవడం జరిగింది. వీలైనంతవరకు ఆ వాక్యాల పక్కనే ఆ సంచిక వివరాలు కూడా చేర్చటం జరిగింది.

ఈ పుస్తకాన్ని డిస్ట్రిబ్యూట్ చేయడానికి అంగీకరించిన రామకృష్ణ అండ్ బ్రదర్స్ వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ పుస్తకాన్ని అందంగా ముద్రించి యిచ్చిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ప్రెస్ వారికి నా కృతజ్ఞతలు

ఈ పుస్తకంపై తమ తమ అభిప్రాయాలను తెలియ జేయ వలసినదిగా సహృదయులైన పాఠకులను సవినయంగా కోరుతున్నాను.

విమర్శకుడు

సూర్యనారాయణ

అభిప్రాయాల చిరునామా :

A. Suryanarayana
C/o Ramakrishna & Bros.,
Book Sellers & Stationers
40/393-5, Park Road,
KURNOOL–518 001



అంకితం

ఈ రచనలపై బహిరంగ చర్చకు నాంది పలికిన జ్యోతి ఆత్మహత్యకు చకితుడనై, తాను మరణించి నాలో విచక్షణా జ్యోతిని మేలుకొలిపి, అమరజ్యోతి అయిన ఆ అభాగ్యసోదరి జ్యోతికి, ఈ పుస్తకాన్ని మనస్ఫూర్తిగా అంకితం చేస్తున్నాను.

1

తులసి దళం

గమనిక: దీనిలో బ్రాకెట్లలో ప్రచురించినవి — సంచిక తేది, ఆ వారం పుస్తకంలో పేజి, వరుస సంఖ్య ఇవ్వబడ్డాయి.

పైం, డేట్ల అయోమయం

1 సరస్వతి

(అ) ఆబ్రికదబ్ర (ఒక పాత్ర పేరు) స్వగతం - సరస్వతి ఒంటి గంటన్నర వరకూ తనతోనే ఉన్నాడు (సంచిక 9-10-80, పేజి 16, వరుస 2).

(అ) రచయిత, శ్రీధర్ ఆబ్రికదబ్రను కలుసుకునే సమయం ముందుగా చెప్పినది - తనని ఇంకో అర గంటలోనే కలుసుకోబోతున్నాడని ఆ క్షణం ఊహించలేదు. (అదే సంచిక) అంటే రాత్రి రెండు గంటలకు కలుసుకోవాలి. కాని వాస్తవానికి రెండున్నరకి కల్సుకుంటాడు.

(ఇ) తులసి గది నుంచి శ్రీధర్ విస్న శబ్దం వచ్చినప్పుడు సమయం - ఒంటి గంటంపావు అవుతూంది. (9-10-80, 18, 2).

(ఈ) సరస్వతి శ్రీధర్ ఇంటికి తిరిగి వచ్చిన సమయం - శబ్దాలు పూర్తయిన రెండు సెకన్ల తరువాత (అదే సంచిక చివర) అంటే ఒంటి గంటం పావు కొద్దిగా దాటుండాలి. కాని అబ్రకదబ్ర ఇంటి నుండి బయలు దేరడమే ఒంటి గంటన్నర దాటిందే!

2 జయదేవ్

(అ) అదే సమయానికి జయదేవ్ తన ఇంటి తాళం తీయడానికి మెట్లెక్కుతున్నాడు (9-10-80, 13, 1) - అంటే రాత్రి పదకొండు గంటలు.

(ఆ) రాత్రంతా పాపని పరిశీలిస్తూ ఉండమని కారదకి సలహా ఇచ్చిన తర్వాత ప్రొఫెసర్ జయదేవ్ తిన్నగా ఇంటికి వెళ్లలేదు. అతడు ఇంటికి వెళ్లేసరికి పన్నెండు దాటి పోయింది (ఇదేం విడ్డూరం?) (16-10-80, 54, 1) అంటే పన్నెండున్నర అనుకుందాం ఈ కొత్త లెక్క ప్రకారం.

(ఇ) జయదేవ్ ఇంట్లోకి వెళ్లి కేవలం ఫోన్ చేసి బయటకు వచ్చాడు (అదే సంచిక)

(ఈ) అయిదు నిముషాల తర్వాత శ్రీధర్ ఇంటిని సమీపించాడు. (అదే సంచిక) అంటే ఒంటి గంట దాటకపోవాలి, కాని.

(ఉ) అయిదు నిముషాల తర్వాత అతడి కారు శ్రీధర్ ఇంటిని సమీపిస్తూ ఉండగా సమయం రాత్రి మూడున్నర. (అదే సంచిక చివర) - ఇదెలా సంభవం?

3 డాక్టరు పార్ధసారది

(అ) పాప పల్సు చూస్తున్నప్పుడు సమయం 6-00 పి. యమ్. (20-11-80, 48, 2),

(అ) షాక్ కొట్టింది ఆ సమయం లోనే (అదే సంచిక).

(ఇ) జయదేవ్ ఆస్పత్రి వరండాలో కూర్చుని వాచీ చూసుకున్నప్పుడు సమయం - ఆరుం పావు (అదే సంచిక) వెంటనే డాక్టరుతో మాట్లాడుతాడు. అటువంటప్పుడు డాక్టరు గంట క్రితం పాప చెయ్యి పట్టుకొని పల్స్ చూస్తుంటే సన్నగా షాక్ కొట్టింది అని ఎలా అంటాడు? (అదే సంచిక).

4. పారిస్ ప్రయాణమెప్పుడు?

(అ) పాప గోళ్లు తీసింది - నవంబరు 14 (నెగ్రో బర్త్‌డే).

(ఆ) సరస్వతి, పైడి తల్లి, స్వామి బిస్తా పెళ్లింది - మరుసటి రోజు (19-6-80, 55, 2) అంటే నవంబరు 15 న అవ్వాలి సాహిర్ చేతబడి మొదలు పెట్టింది ఆ రోజే.

(ఇ) ఆ రోజు శ్రీధర్ ఆఫీసుకి వెళ్లలేదు. ఫోన్లో అబ్రకదబ్రని కొంటాక్టు చేసి, కారదతో చెప్పడాన్ని బట్టి, వారి పారిస్ ప్రయాణం పదిహేను రోజుల్లో (ఆ రోజు పాపకు, కొడ్డిగా నలతగా కూడా ఉంటుంది). (26-6-80, 62, 2) అంటే నవంబరు 30 అవ్వాలి కాని నిజానికి పారిస్ ప్రయాణం - డిసెంబర్ 7 అవుతుంది.

ఏది సరియైన రోజు?

1) (అ) ఇంక నెల కూడా లేదు. ఇంతసరకు ఏమీ జరగలేదు. (26_6_80, 63, 3) అంటే అర్థం తులసి పుట్టిన రోజు జనవరి 14కి అని అర్థం. దీనిని బట్టి ఈ సంభాషణ డిసెంబరు 14 తరువాత అని అనివిస్తుంది.

(ఆ) ఇంకొన్నాళ్ళ రోజుల్లో వాళ్లు పారిస్ వెళ్లిపోతారు (అదే సంచిక) వాస్తవంగా పారిస్ ప్రయాణం డిసెంబరు 7. అంటే ఈ సంభాషణ డిసెంబరు 4 న అని అనిపిస్తుంది. రెంటిలో ఏది సరియైనది?

2 మరి దీని మాటేమిటి?

అంతకు ముందు రోజే సెండాఫ్ పార్టీ జరిగింది. (10_7_80, 43, 1). దీనిని బట్టి శ్రీధర్ వాళ్ళ అబ్బకదబ్బ ఇంటికి డిసెంబరు ఆరున వెళ్లినట్లుగా తెలుస్తోంది. ఆ రోజే పాప మిరపకాయలు తొక్కడం, తులసి మొక్క పీకడం జరిగింది. కాబ్రా ఆ క్రితం రోజు చెప్పిన ప్రకారం - కాష్మోరా బయలు దేరుతూంది. ఈ రాత్రి పన్నెండు గంటలకి మీ ఇంటిని చేరుకుంటుంది. (ఈ చేరుకోవడం కుక్క కనిపెట్టినట్లుగా రచయిత తరువాత రాస్తాడు). తరువాత ఇరవై ఒక్క రోజుల్లో (3_7_81, 11, 1) దానిని బట్టి ఆ రోజే (పార్టీ జరిగిన రోజే) పాపకు రోగాలు ప్రారంభం కావాలి. కాని అలా జరగలేదు. తర్వాత రోజు ఎయిరు పోర్టుకు వెళ్లే వరకూ ఏమీ జరగలేదు.

ఇలా ప్రతివారం పాఠకులకు ఉత్కంఠ లో (దానినే "ఎక్షన్" అంటారేమో!) ఉంచాలని పూర్తిగా పాఠకలోకాన్ని. ఆఖరికి సీరియల్ ప్రచురించిన సంపాదక వర్గాన్ని కూడా అయోమయంలో పడేసేరు.

ప్రచురణలో లోపాలు, సంపాదక వర్గ తికమక

1) (అ) రాబస్ట రాసిచ్చిన ఆస్తి ఐరవై లక్షలు.

(ఆ) (30-10-80, 15, 2) లో - అతడి కళ్ళ ముందు ముప్పై లక్షల ఆస్తి మెదులూతుంది.

(ఇ) (13-11-80, 12, 1) లో ముప్పై లక్షల ఆస్తి గురించి పాప.

(ఈ) 27-11-80, సంచిక నుండి జరిగిన కథలో ఐరవై లక్షల ఆస్తి అయి పోతుంది.

(2) అతని గది ఆ ఇంటి మేడ మీద వరండాకి వెనుక పైపు ఉంది. (8-5-80, 14, 1) ఇక్కడ అతని బదులు అనిత ఉండాలి.

(3) (24-4-80, 12 1) లో మూడవ లైను నుండి తిరిగి ముద్రింపబడింది.

(4) రంగయ్య అలికిడి వినిపించటం లేదు. (8-5-80, 12, 1) రంగయ్య పాత్ర అసలు లేదు. రంగయ్యకు బదులుగా రామయ్య అని ఉండాలి. అలాగే అదే సంచిక 13వ పేజీ 1వ కాలమ్ లో కూడా అట్లే 29-5-80 లో 15 వ పేజీ 2వ కాలమ్ లో కూడా.

(5) పార్థసారధి కళ్ళు విప్పాడు. (4-12-80, 41. 2) పార్థసారధి కాదు జయదేవ్ అని ఉండాలి.

(6) (25-9-80, 12, 2) లో సాయుంత్రం ఆరయింది అని రెండు సార్లు ఉంటుంది. అక్కడ మొదటిది (సక్షత్రం గుర్తుల ముందు) ఉండకూడదు.

పాప మరణిస్తుందా?

మరణిస్తుంది.

(1) రేపు అనేది పాపకు లేదని, ఆ రోజు రాత్రి పాప కోమాలోకి వెళ్ళి పోబోతూందనీ (2-10-80. 11, 2),

(2) ఇంకా ఇరవై ఆరు గంటలు పాప మరణా నికీ (-10-80. 15, 3) ఇది రచయిత స్వీయ అభిప్రాయం ఏ పాత్ర ద్వారా కాకుండా.

(3) సరిగ్గా పదమూడు గంటల తర్వాత పైడి తల్లి ఇరవై లక్షలకీ వారసుడు ఆవుతాడు. (23-10-80, 13, 2) పాప మరణిస్తే కాని మరొకరు వారసులు కాలేరు.

(4) ఎందుకంటే .....ఏమీ ఉండదు కాబట్టి (23-10-80, 55, 1) పాప బతకదని అర్థం.

(5) పాప ఊపిరి ఆగి పోయిందీ (11-12-80, 56, 2).

ఇవి టెన్షన్ సృష్టించడం కోసం మోసం చేసినట్టు కాదా? ఇండియన్ కాంట్రాక్టు చట్టం "సెక్షన్ 17" ప్రకారం ఒక అబద్దపు అంశాన్ని అది నిజమని నమ్మి

కుంటానే, నిజమని సూచించటం అన్న దానిని మోసంగా పరిగణిస్తారు. మరి ఇక్కడ రచయిత - పాఠకుడికి ఇది వర్తించదా! ఆచరణ రీత్యా నష్టం పొందడం - మానసికంగా భయపడడమే ఆ పాత్ర బతుకుతుందా అనే అనుమానంతో.

కొద్రా ఫీలింగ్స్!

(1) దీపపు మసక వెలుతురులో వృద్ధుడు ఉలిక్కి పడటం అస్పష్టంగా కనిపించి ది (24-7-80 11, 2) అని రచయిత చెబ్తాడు. వాస్తవానికి కొద్రా ఇంకా కళ్ళు మూసుకునే ఉంటాడు అప్పటికి, పని ఎవరికి అస్పష్టంగా కన్పించిందో తెలియదు, మూడో పాత్రకూడా అక్కడ ఉండదు.

(2) కొద్రా మంట ముందు నిలబడి ఉన్నాడు. ఆ మంటల వెలుగు అతడి కళ్ళల్లో ఎర్రగా ప్రతిబింబించి అతడిని మరింత భయంకరంగా కనిపింప చేస్తుంది. (18-12-80, 55, 1) శ్రీధర్ అప్పుడు కొద్రా వెనుక వైపు ఉంటాడు. కొద్రా ముఖం ఎలా కన్పడుతుంది? ఏమో!

పైడి తల్లి అతి భయంతో స్మశానంలో మరణిస్తాడు. దానికి కారణం నారాయణరావు చేసిన ట్రిక్కులు. అతను కనీస చదువు కూడా చదువు కోలేదని రచయిత మొదట్లోనే చెప్తాడు. అటువంటప్పుడు సైన్సుకి

సంబంధించిన అనేక ప్రయోగాలు చేసి పైడి తల్లిని ఎలా భయపెట్టాడో అర్థం కాదు.

ఎలా తెల్సింది?

(11-9-80, 41, 3) లో తన పూజకు ఎవరో అడ్డు తగులు తున్నారని స్వామితో కాద్రా అంటాడు. అడ్డు తగలడం అంటే పాపకు జయదేవ్ హిప్నాటిక్ ట్రీట్‌మెంట్ చేస్తూ ఉండటం. ఆ విషయం కాద్రాకు ఎలా తెల్సిందో తెలీదు.

తప్పులు

* "కాష్మోరా" అనే విద్యని ప్రారంభించడానికి ముందు కాద్రాకి డబ్బు ఇస్తే వద్ద కేవలం ఇది ప్రతీకారానికే (3-7-80, 11, 3) అన్నవాడు, తన లెక్క ప్రకారం కాష్మోరా విద్య పూర్తయిన తర్వాత స్వామి, పాప ఎలా ఉందో చూసోస్తానన్నప్పుడు, స్వామి మీద అపనమ్మకంతో (డబ్బు ఇస్తాడో లేదోనని) అతడి కాలి మట్టిని తీసి దాస్తాడు. (20-11-80, 48, 2) ముందు వద్దని తర్వాత బేరాలా!

* పాపకి ఎలక్ట్రానిక్స్ సంకేతాలు వచ్చేది రాత్రి పన్నెండు గంటలకు. కాని ఇపవైప రోజు రాత్రి మాత్రం ఒంటి గంటం పావుకు విచిత్రమైన ధ్వనులు పాప గది నుండి వినిపిస్తాయి. (9-10-80, 18, 3) ఎక్కడెక్కడో తిరిగి వచ్చిన సరస్వతి వచ్చిన పైమ్మే తులసి తలుపు

తీసుకొస్తుంది. అలా వచ్చినది సరస్వతిని దారుణంగా చంపి రక్తం చుక్కలు తాగడమేమిటి? పిశ్శై సంకేతాలు రోగాలకు సంబంధించినవే పంపుతాడు. కాని రక్తం తాగమని చెప్పలేదు. రోజూ రక్తం పొ ్తన్నాడో లేదో పిశ్శైకి తెలియదు. పాప దగ్గర రిసీవింగ్ అంటీనా ఉంచన్నాడు గాని. సూచనలు పంపే సెట్ వీడీ ఉన్నట్టు చెప్పలేదు. అఖరుసారి పాప రక్తం తాగడంలో అర్థంలేదు. కాని ఆ రోజు తాగడం అనేది దారుణంగా ఉంది. ఇది కాష్మోరా ఉన్నదని చెప్పడానికో, చిన్నపిల్లల చేతనైనా ఎంతటి దారుణాలైన పనులైనా చేయించవచ్చని నిరూపించడానికో!

* డాక్టరు పార్థసారధి పాప పల్సు చూస్తున్నాడు. పక్కనే ప్రొపెసరు జయదేవ్ ఉన్నాడు. అతడి మనసంతా చికాకుగా ఉంది. అంతకు ముందే ఆతడికీ డాక్టరుకీ సంభాషణ జరిగింది. (23-10-80 52, 3) వాస్తవానికి జయదేవ్ చివరిమాట అనేసి వెంటనే బయటకు వచ్చేస్తాడు, డాక్టరు పక్కన నిలబడడు.

* శ్రీధర్ కాద్రాని చంపిన తర్వాత బొమ్మ చుట్టూ కట్టిన ఒక్కో బంధాన్ని విప్పుతున్నాడు (18-11-80 58, 2). కాని అంతకు ముందుకోజే కాష్మోరా స్వయంగా విచ్చేసి బంధనాలన్నీ విప్పేస్తాంటే కాద్రా కళ్ళింత చేసుకొని అనందంతో చూస్తున్నట్టు రచయితే స్వయంగా చెప్పాడు (4-9-80 21, 2)

* పాపకి వీడ్కోలు రోగంలో మామూలు శబ్దాలు, మాటలు సరిగా వినిపించవుగాని, పాలు పితికి నప్పుడు దాన చెంబులో పడిన శబ్దం వినిపిస్తూందన్నారు. (24-7-80 14, 1) శ్రీధర్ ఇంట్లోగాని, పాప గది పక్కనగాని ఆవు గాని, గేదెగాని ఉన్నట్టు సీరియల్‌లో చెప్పలేదు.

* జయదేవ్ పాపని హిప్నాటైజ్ చేసి నిద్రపుచ్చినప్పుడు రాత్రి 10-11 గంటల మధ్య మూడుసార్లు కదిలినట్లు రాసేరు. (11-9-80 43, 3) పిల్ల ఇచ్చే సంకేతాలు రాత్రి 12 గంటలకు.

మరి ఇవేమిటి?

* చివరి రోజు పాప శరీరాన్నుండి సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో డాక్టరు పార్థసారధికి షాక్ కొడుతుంది. షాక్ కొట్టడమంటే సూచన వచ్చినట్టు. కాని సూచన ఎప్పుడూ రాత్రి పన్నెండు గంటలకే రావాలి అప్పుడొచ్చిన సూచన అఖరుదే అనుకొంటే అది జయదేవ్ తాయెత్తు తీసిన తర్వాత వచ్చింది. పోనీ ఇరవయ్యవది అనుకుంటే (కోమాలోకి వెళ్తున్నావు అన్న సందేశం) పాప కోమాలోకి అప్పటికే వెళ్లిపోయింది. పాప కోమాలోకి వెళ్లిపోయినట్టుగా బ్రాహ్మణ్ శ్రీధర్‌లు పాప దగ్గర ఉండి మాట్లాడుకుంటూన్నపుడే చెప్పబడింది. (16-10-80 53,2) అయితే ఇంతకీ ఆ సూచన ఏమిటి?

* స్టోరు రూమ్‌లో దొరికిన చిన్నపెట్టెతోపాటు ఉన్న దానిలోని కోడ్ పదం అర్థంకాదు. అది ఎన్నో సూచనో కూడా తెలియదు. ఈ కోడ్ చేసినా సరియైన పదం రాదు (4_12_80 42, 1)

* చివరి సూచన జయదేవ్ పాత్రద్వారా చెప్పిన సందేశం తప్పు.

Your heart is stopping stopping stopping (18-12-80 55, 3)

అంతకు ముందు డీకోడ్ చేసిన సూచన ఇలా వుంది.

Your heart is going to stop.
Slowly S....L... O....W....L....Y...
S...L...O...W...L...Y. (4-12-80 43, 2)

* పాపకి రెండోరోజు చిగుళ్ళనుండి రక్తం వస్తూందని సీరియస్ మిగతా భాగంలో చెప్పినా రెండవరోజు శ్రీధర్ డాక్టరుకి ఫోనుచేసి_ పాప కుడివైపు భాగం అంతా నీలంగా మారిపోయినట్టు చెబ్తాడు. (17_7_80 14, 2) ఆరోగానికి ఈ రోగానికి సంబంధమేమిటి?

* డామ్ ఇంటిలిజంట్ అనితకి డిగ్రీ పూర్తవడానికి 22 సం॥లు దాటాలా! (3_7_80 13, 1)

* కథ ప్రారంభంలో నమ్మక చేతులు కాల్చుకున్న వాళ్లున్నారు శ్రీధర్ లా అని అనడం, ముందు ప్రద్రశకు త్తలను అతడు నమ్మక పోవడం వల్లే, ముందే తగిన జాగ్రత్త పడకపోపడమే పాప బాధలకి కారణం అని చెప్పినట్లెగా!

* రచనలో ఎడిట్ చేసిన భాగాలుంటే, ఆ విషయాన్ని బహిరంగంగా చెబ్తే అది ఎటువంటి రచనో తెలుస్తూంది.

* ఒకొక్కసారి పాత్రల స్వభావాలు మనకి అర్థంకావు. రచయితే కష్టపడి వాడు ఫలానా ఫీలింగ్ చూపించాడు అని మనని బలవంతంచేస్తే పసం పాపం అనో, చీచీ అనో, దుర్మార్గుడు అనో వాడికి విశ్లేషణ తగిలించు కోవల్సి వస్తూంది. తిరా చివరకి మళ్లీ మనమే పెధవలం అవుతాం. ఉదా. రామయ్య

* కాష్మోరా ప్రయోగంలో బొమ్మని చేసి కాలిబాటలో పాతి పెట్టాడని (3-7-80 11, 1) లో రాయడం జరిగింది. అంటే ఒక బొమ్మే అని అర్థం వస్తూంది. కాని (17-7-80 15, 3) లో రెండు బొమ్మల్లో ఒక బొమ్మని మంత్రగాడే హింసిస్తాడని రాయడం జరిగింది.

* ఆ రోజు 'అకాలవంతము" (24-7-80 15, 1) అనడాన్ని బట్టి తరవరోజు అని అర్థం వస్తూంది. కాని కొన్నిలైన్ల తర్వాత ఆ వేళకి అది ఎనిమిదోరోజు అంటే 'ఉదరోద్బాదనం' అనడం జరుగుతుంది.

అనవసరాలు:

1) ఒకచోట భయంకరమైన దాన్ని దేన్నో పర్శించి చివరికి కుక్కపిల్ల అని తేల్చెస్తారు. ఇది పూర్తిగా అనవసరం. ఇటువంటి వాటిపల్ల పాఠకులకి భయం పెంచడం (పెన్షన్!) తప్ప మరో ప్రయోజనం లేదు.

2) పాప ఆఖరిరోజు రక్తం తాగడం శ్రీధర్‌ను భద్ర విద్యలు ఉన్నాయని నమ్మించడానికి,

3) డాక్టరుకి కరెంటు షాక్ కొట్టడం మిగతా కథ జయదేవ్ పాత్రద్వారా సడుస్తుందని చెప్పడానికి,

4) వంటింట్లో డయాగ్రమ్ ఎలక్ట్రానిక్స్‌వల్లి వచ్చినవే పాప జబ్బులన్నీ అని చెప్పడానికి ఉపయోగపడతాయి. ఇవన్నీ సినిమాటిక్ టర్న్‌లే.

5) ఈ రచనలో ఒక పాత్ర ఆత్మహత్యని చాలా వివరంగా వర్ణిస్తారు. నిజానికి అంతవర్ణన అనవసరం ఆ విధంగానే నిజజీవితంలో ఆపరించి ఆత్మహత్య చేసుకున్న జ్యోతి విషయం తెలిసినదేగా? (11-8-80 12, 1)

సైంటిఫిక్ రీజనింగ్ సాకులు

1) "ఇస్మాయిల్ ప్రేతాత్మలని పిలిచి అడిగేడు కూడా" నవ్వింది కారద. "నమ్మో వాళ్ళంటే మంత్రగాళ్ళు ఎన్ని వెషాలైనా వెస్తారు" (18-12-80 60, 2)

మరి దీని పాపమేమిటి?

(చూ. 12-6-80 2ప, 2-3 కాలమ్‌లు)

"ఆ ఆత్మని జనరల్ నాలెడ్జిలో ఒక ప్రశ్న అడిగేను. "కాంబియా ప్రధాని ఎవరిని?" "ఏమని చెప్పింది-" "జనరల్ డిసౌజా అని చెప్పింది" "కాదా?" "కాదు. కార్ల్ మాటన్" అదే కార్లో ఓ ట్రాన్సిస్టరు ఫిట్‌చేసి ఉంది.

వాళ్లెగాని దాని స్విచ్ ఆన్‌చేసి ఉంటే తొమ్మిది గంటల న్యూస్ వచ్చి ఉండేది. కాంబియాలో కూప్ జరిగిందనీ ఆ రోజు సాయంత్రమే జనరల్ డిసౌజా పదవిలోకి వచ్చేదని వాళ్లకి తెలిసి ఉండేది.

2) ఎయిరు పోర్టులో పాపకి హిస్టేరియా వచ్చేటప్పటికి కాష్మోరా అన్నపదం ఎవరికీ తెలియదు. ఆ సంఘటన జరిగిన రాత్రి పైడితల్లి శ్రీధర్ ఇంటికి వస్తాడు. (17-7-80 12, 1) ఇక అటువంటప్పుడు రామయ్య వాళ్లమాటలు (సరస్వతి. పైడిగల్లి తల్లివి) చాటుగా విన్నాడని, అవి పిల్లకి చెప్పాడని ఏలా అంటాము?

3) మరి గుండె ఎందుకు ఆగిపోయింది?

డాక్టర్లనుంచి వచ్చే దాడిని తప్పించుకోవడానికి బహుశా! "బ్రతికుండగానే అటాప్సీ చేస్తే అది మెడికల్ ఎథిక్స్‌కే విరుద్ధం" అన్న నియమం ప్రకారం గుండె ఆగిపోతే ఇంచుమించుగా మరణించినట్లుగా అప్పుడు గుండెని బయటకుతీసి సన్నివేశాన్ని సృష్టించవచ్చు.

4) రామయ్య పాత్ర స్వభావం :

i) వంట గదిలోంచి డైనింగ్ రూమ్‌లోకి రాబోతూన్న రామయ్య హఠత్తుగా ఆగిపోయాడు (26-6-80 62, 3) (పాపగోళ్లు తీసేరన్న విషయం తెలిసి)

ii) ఇంత చిన్న ఆధారంతో అంత పెద్ద అనుమానాన్ని

పెంచుకోవడం న్యాయమేనా? గోళ్ళకేముంది? చిన్నపిల్లల గొళ్ళు ఎవరైనా తీస్తారు. (అదే సంచిక 63 వ పేజీ 1వ కాలమ్)

(చేతబడేమోననే అనుమానం)

iii) ఆ వృద్ధుడు పాపవైపు క్షణంపాటు జాలిగా చూసేడు. పాప కదిలి వెళ్ళిపోయింది అటేచూస్తూ నిల బడ్డాడు (అదే సంచిక 63వ పేజీ 2వ కాలమ్) (పాప వెంట్రుకలు, గోళ్ళు సరస్వతి తీసెడని తెలిసి)

iv) రామయ్య ఈ మాటలకి నిరాసచెందేడు. నాల్గు రోజులనుండి వెధిస్తున్న అనుమానం నిజమవ్వాలని అతను కోరుచున్నాడు. అదే నిజమైతే తిరుగబడి చేయించి పాపని రక్షించుకొవచ్చు. (24 7-80 14, 2) (చేతబడి కాదని తెలిసి)

v) ఈ పరిస్థితి పట్ల అందరి కన్నా ఎక్కువ కొట్టు మిట్టు లాడుతున్నది రామయ్య. అతడికి అనుమానం సర స్వతిమీద గాడంగా వుంది. నెలరోజుల క్రితం పాప తాలూ గోళ్ళు, వెంట్రుకలు అతను సెకరించాడని తెలిసినప్పుడే అతడు విషయం అందరికీ వెల్లడి చేసివుంటే ఈ కథ ఇంతవరకూ కొనసాగకుండా వుండిపోయెది (21-8-80 53, 2) (పాప అనారోగ్యం గురించి)

పై వన్నీ రామయ్య తనలో తను అనుకున్నవే. పైకి ఒక్కమాట అన్నవికావు. పై వన్నీ రామయ్య అలా

మనసులో ఆలోచిస్తున్నాడని చెప్పినది స్వయంగా రచయితే. ఈ రచయితే ఇటువంటి రామయ్య డబ్బుకోసం అశపడి ఏదో చేసెడని అభాండం వేస్తాడు చివరికి. ఎవరైనా మనిసులో చెడుగా ఆలోచించి పైకి చెడుగా ప్రవర్తించే వాళ ఎవరూ వుండరు. మరి ఇలారాసిన రచయిత ఏ రకానికి చెందుతాడో మీరే ఆలోచించండి.

5) సాహిర్ మరణానికి సైన్సు ఏం సమాధానం చెబ్తుంది?

ప్రతిమరణానికి సైన్సు సమాధానం చెప్పగలేదు. అని ఒక పాత్రద్వారా రచయిత చెప్తాడు. సమాధానం సైన్సు నుంచి కాదు రచయిత చెప్పాలి. దీనికి కింది రచయిత దృడఅభిప్రాయాల్తో సరిపెట్టుకోవడమ్మే. (చేతబడి, మంత్రశక్తులు లేవని రచయిత అనలేదనడానికి నిదర్శనాలు.)

* చేతబడి చేయబడిన వ్యక్తి సమస్త బాధల్నించి తాత్కాలికంగా విముక్తి పొందుతాడు. అది చూసి ఇంటిల్లిపాదీ అప్పటివరకూ అనుభవించిన కష్టాలు తొలగిపోయాయి కదాని సంతోషపడ్తారు కూడా (2-10-80 11, 3)

* చేతబడిలో చేతబడి చేయబడిన వ్యక్తి ఆన్నిరోజులూ నిద్రపోడు. పడుతున్న బాధలవల్ల రోషతో కొద్ది సెపు కన్ను మూస్తే మూయవచ్చుగాక, అది నిద్రఅని భ్రమపడకూడదు ఆ రోషతో వచ్చిన మత్తులో ఒకసారి మనం గిల్లినా అది

ఆ వ్యక్తికి తెలీదు ఒకోసారి కళ్ళు తెరచుకొని కూడా ఆ నిద్ర (మత్తు) పోవచ్చు అ వ్యక్తి. (2-10-80 10, 3).

* ఇచంతా చెతబడి అని తెలుసుకున్నా ఆ విజ్ఞానవంతులు దీన్ని నమ్ముతారా? ఆయినా కాష్మోరాని ఎదిరించగలిగిన మహాశక్తి ఏముంది ఈ ప్రపంచంలో (2-10-80 11, 1)

* చెతబడి, బాణుమతీ లాటివి వున్నవని నమ్మేవాళ్ళు లేవని చెప్పేవాళ్ళని ఎంతమాళనగా చూస్తారో లేవని అనేవాళ్ళు షన్నఏనీ చెప్పేవాళ్ళను అంతచులకనగాచూస్తారు. ఇది నిరంతర భావాల ఘర్షణ. (18-12-80 69, 1)

* గురువు అనుమతి లేకుండా వెళ్లడిస్తె ఆ వెళ్లడించిన వాడు దారుణంగా చచ్చిపోతాడు. వంశంలో ఎవరూ మిగలకుండా పోతారు. ఆయినా నీకు చెప్తాను, నేను సర్వనాశవం ఆయినా సరే అని (30-10-80, 12, 1) లో రాసి దాని తర్వాతే బ్రాకెట్‌లో (నా కుటుంబం లో ఒక వ్యక్తి మిగలకుండా పోయినా సరే - నేను కనుకున్న విషయాలు చెప్పాలి. అందరికీ చాటించాలి.) అని వుంటుంది. నిజానికి ఇక్కడ బ్రాకెట్ అనవసరం. లేకపోతె రచయిత భయపడనని చెప్పుకొడానికా?

తులసిదళం సుమారు 36 వారాలపాటు సాగింది. మూడవ సంచిక నుండి ఇంచుమించుగా చివరి సంచిక వరకు క్షుద్రశక్తుల వర్ణన నిరాగాటంగా సాదియిపోయింది. రచనలో ఎక్కడా చేతబడి, కాష్మోరాలు లేవని చెప్పలేదు

రచయిత. కొన్నిచోట్ల నమ్మకంగా వర్ణించడం జరిగింది. ఈ క్షుద్రశక్తుల గురించి అనవసర వివరాలిచ్చి పాఠకులను భయపెట్టి (దాన్నె టెన్సన్ అంటారెమో!) కథకు పాఠకుల ఉత్సాహాన్ని కలిగించుకున్నారు. పత్రిక వారు స్వయంగా ప్రకటించిన ప్రకటనలను బట్టి, పాఠకులు రాసిన ఉత్తరాలను బట్టి పాఠకుల ఎంత మానసిక ఆందోళన, చెందారో ఊహించుకోవచ్చు. ఇంతకాలం వీటినే వర్ణించి ఇవిలేవంటే పాఠకులకు నమ్మకం కుదరదు. అప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చేసి ఉంటారు. పాప బతికింది అని తెలిసిన తర్వాత రచయిత చెప్పే మాటలను అంతగా పట్టించుకోరు.

శ్రీధర్ సైన్సుమీద నమ్మకం వున్నవాడు. ఓ సంఘటనతో క్షుద్రశక్తులపై నమ్మకం వీర్పరచుకుంటాడు. సీరియల్ చివరివరకూ అ నమ్మకం కొనసాగించి, అ నమ్మకం వల్లే పాప బతికిందని గ్రహిస్తాడు. ఈ సమయాల్లోనే శారద ఆస్తికురాలు, ఆ సంఘటనతో సైన్సుపై నమ్మకం పెంచుకొంటుంది. ఇంపులో శ్రీధర్ నాయకుడు (సాంఘికంగా మాత్రమే) శారద నాయిక. ఎవరైనా నాయకుడి అభిప్రాయాల్తో పే ఏకీభవిస్తారు. అతడు చేసే పనులనే హర్షిస్తారు. ఆ సంఘటన వరకు శారద అభిప్రాయాల్తోనూ, తర్వాత నుండి శ్రీధర్ అభిప్రాయాల్తోనూ ఏకీభవించేటట్లు అధికంగా శ్రద్ధ తీసుకున్నట్లని పిస్తుంది. శారద సైన్సు అభివృద్ధికి నిర్మాణాత్మకమైన పనేదీ యలేదు. కేవలం

కబుర్లలోనే చెబూ్తవుంటుంది. తులసి మొక్క విలువను ఫకీరు చెబ్తాడు. దాని తర్వాతే పాఠకులెవరైనా తులసి మొక్క పాతుకోవడం జరుగుతుంది. అప్పటికి కారద మారిపోయి వుంటుంది. ఆప్పుకు కారద అభిప్రాయాలకు విలువలేదనగా.

తులసిదళం చివరి సంచికలో (1_1_81, 11, 1) "చేతబడే కాదు, టేలీపతీ. క్లైరవాయెన్స్ అంతా బోగస్" అని. తిరిగి అక్కడే 'అంటే ఇపన్నీ లేవని కాదు' అని. తర్వాత చేతబడి లాంటివి 'మనీషి చేతకాని తనం మీద తెలివయినవాడు ఆడుకునే ఆటలు' అని 'నిజమైన శక్తి వేరని', రచయిత రకరకాలుగా రాస్తాడు, అసలు రచయితకు అవగాహన శక్తి ఎంత వుందో సందేహించ వలసి వస్తూంది.

చివరగా రచయిత పలికిన కొన్ని చిలపలుకులు యదా తథంగా చేర్చడం అంత అసంబద్ధం కాదేమో!

1) బ్లాక్ మాస్‌కి వివరణనిస్తూ, ఇంగ్లీషు సినిమాలు చూసె, పుస్తకాలు చదివీ భ్రాంతులు పెంచుకొన్నవాళ్ళ అజ్ఞానంతో ఆడుకోవడం సులభం అనిపించింది అనీ ఒక పాత్ర ద్వారా రచయిత అంటాడు.

2) తెలివి తక్కువ వాడి అజ్ఞానంతో తెలివైనవాడు వ్యాపారం చెయ్యటం అన్నది వ్యవస్థలొనె వుంది అని మరొపాత్ర ద్వారా,

3) "ఇండియాలో క్షుద్ర విద్యలు ప్రయోగించేవాడిమీదా, దానికి పురిగొల్పిన వాడిమీదా ఏ నేరమూ లేదు, 'లా' లో ఎక్కడా అదిలేదని" మరొక పాత్ర అంటుంది.

4) అసలు కథ మొదలుపెడుతూ క్షుద్రవిద్యలూ, సైయ్యాలూ వున్నా లేవా అన్న దాని మీద రచయిత అభిప్రాయం అనవసరం అనడం జరిగింది. అటువంటప్పుడు రచన మధ్యలో వచ్చి వాటి గురించి స్వయంగా వర్ణించి చెప్పడమెందుకు? కథ అంతా పాత్రల ద్వారానే జరగాలి.

5) ఈ నవలలో చాల వరకు సేకరించిన సమాచారమే అందజేయబడ్తోంది అని కూడా రాయడం జరిగింది. కేవలం సేకరించిన సమాచారమైతే కథలా మలచి స్వంత రాతలు రాయకూడదు.

తులసి

అయోమయాలు

* అతడి వయసు వంద సంవత్సరాలు దాటి పదేళ్ళయింది. (8-1-81 12, 2) (డాక్టరు చదువు పూర్తయిన తర్వాత అంటే నాలుగేళ్ళ తర్వాతది కింది సంభాషణ) విషాచీ నీ వయసెంత? (15-1-81 60, 3)

మూర్ఖుడా నా వయసు నూట ముప్పయి అయిదేళ్ళ (ఆడే సంచిక చివర) (వాస్తవానికి ఆ లెక్క ప్రకారం 114 ఏళ్ళుండాలి. డాక్టరు కాదు మూర్ఖుడు, పేజీకి ఒక విధంగా,

వారానికి ఒక రకంగా రాస్తుంటే కూడా ఈ అవకతవకలు కనిపెట్టలేక చదినిన మనమంతా మూర్ఖులమే)

* ఇంకో పది సంవత్సరాలలో ఆ గ్రామంలో మరో మహా మాంత్రికుడు తయారవ బోతున్నాడన్నమాట. (8-1-81 14, 3) ఇరవయ్యేట మహా మాంత్రికుడవబోతున్నాడు (అదే సంచిక) సంవత్సరం గడిచింది. దార్కాకి పన్నెండు సంవత్సరాలు వచ్చినాయ్. (15-1-81 52, 2) (ఇరవయ్యేట (పదేళ్ళలో) మాంత్రికుడవతా డన్నప్పుడు సంవత్సరం దాటితే పదకొండు కాకుండా పన్నెండేళ్ళు ఎలావస్తాయి.)

* అయిదు సంవత్సరాల క్రితం నూట ఎనిమిది ముళ్లు గుచ్చబడిన బొమ్మ. (15-1-81 55, 1)

ఆ ఉత్తరం నాలుగు సంవత్సరాల క్రితం మరింత జీవంతో ఉంది. (15-1-81 58, 1) (బొమ్మకి సూదులు గుచ్చినదీ, ఉత్తరం వచ్చినదీ వాస్తవానికి ఒకే సమయంలోనే. అయితే ఒకటి నాలుగు సంవత్సరాలు, మరొకటి అయిదు సంవత్సరాలు ఎలా అవుతాయి)

* నీ వయస్సెంత?- పదహారు (15-1-81 59, 2) (ఈ విషయాన్ని దార్కా ఆంధ్రప్రదేశ్‌కు. తులసిని పెదకటానికి బయలుదేరేముందు అనడం జరుగుతుంది. అప్పటికి (విద్య పూర్తయే నాటికి) నాలుగేళ్లవుతుంది. ఆ ఉత్తరం నాలుగు సంవత్సరాల క్రితం షుంత జీవంతోఉంది అనడం

ద్వారా ఈ విషయం స్పష్టపడుతుంది. అటువంటప్పుడు దాక్కా వయసు పదునాలుగు సంవత్సరాలే అవ్వాలి.)

* ఆ రోజుతో కార్తీకమాసం వెళ్లిపోతూందనీ (22_1_81 54, 2) అని రాయడం జరిగింది. అంటే ఆ రోజు అమావాస్య అన్నమాట. చూస్తూ ఉండగానే పది రోజులు గడిచిపోయాయి....ఆ రోజు అమావాస్య (29_1_81 13, 1) (దాక్కా బిస్తానుండి అమావాస్యనాడు బయలుదేరి పదిరోజులైంది, అప్పుడే మరో అమావాస్యా!)

* జయదేవ్ విశాఖపట్నం నుండి శ్రీధర్ ఇంటికీ ట్రంక్ కాల్ చేసినప్పుడు సమయం 12_30 ని.లు శ్రీధర్ ఇంట్లోనూ అప్పుడే ఫోను మోగుతుంది. (18_6_81 64,2) కాని వెంటనే పార్థసారధి ఇంటికి ఫోనుచేస్తే రెండు గంటలవుతుంది. ఇప్పుడా రాత్రి రెండుగంటలకని(25_6_81 22, 1) అనడంద్వారా ఇది అర్థం అవుతుంది.

* విశాఖపట్నంలో జయదేవ్ తులసిని హిప్నాటైజ్ చేసినప్పుడు పన్నెండు కొట్టిందన్నారు (18_6_81 63, 1) గంట అయ్యేక తిరిగి తులసి గదిలోకి వెళ్లాడు (18_6_81 64, 1) అప్పుడు ఒంటిగంట కావాలి కాని అప్పుడు దాదాపు పన్నెండున్నరయింది (అదే సంచిక) అని రాయడం జరుగుతుంది.

* దాక్కా సిద్ధేశ్వరి ఆలయాన్ని ధ్వంసంచేసి వచ్చిన తర్వాత చూసుకుంటే తులసి వెంట్రుక ఉండదు. అందుకని

మరుసటిరోజు మరణా నికి అన్ని ఏర్పాట్లు చేసుకొని చావ డానికి సిద్ధంగా ఉంటాడు. కాని తులసి తనకు సన్మానాలు ఉన్నాయని నాలుగు రోజులు ఆలస్యంగా వస్తానని తండ్రితో ఫోనులో చెబుతుంది. కాని మరుసటిరోజు చస్తూన్న దార్కా దగ్గిరకి, ప్రయాణానికి ఎలా బయలుదేరిందో అర్థంకాదు.

పైల అయోమయాలు :-

* (అ) జయదేవ్ ఇంటి ఓనరు మనవరాలికి ఇంజక్షన్ చేసినది ఉదయం పది గంటలకు. (13-8-81, 69, 1).

(అ) వెంటనే వెంకట్ ఇంటికి బయలుదేరతాడు (అదే సంచిక)

(ఇ) దాదపు అరగంటసేపు పాత ఇంజక్సన్ బాటిల్స్ కోసం వెతుకుతాడు (20-8-81, 10, 3)

(ఈ) మరో అరగంట తర్వాత ప్రొలూటిన్ బాటిల్ దొరుకుతుంది (అదే సంచిక)

(ఉ) మరుసటి రిపెల్లర్ ఆన్ చేస్తాడు. రచయిత చెప్పిన ప్రకారం గంట తర్వాత అది పని చేస్తే (అదేసంచిక) 10 గంటలు + అరగంట + అరగంట + 1 గంట = 12 గంటల మధ్యాహ్న ప్రాంతంలో రిపెల్లర్ పని ప్రారంభించాలి.

(ఈ లోపునే దార్కా చేటి పది నిముషాలు మాటలు రికార్డు చేస్తాడు. టేపు రికార్డరు ఎక్కణ్ణుంచి తెచ్చాడో,

ఏ రూమ్‌లో రికార్డు చేసేడో తెలియదు వెంకట్ ఇంట్లో ఉండగానే. తర్వాత వెంకట్‌కు ట్రాప్ ఆన్ చేసి వివరాలు మెల్లిగా లాగుతాడు. అదయిన తర్వాత 'చందమామ' పుస్తకం చూడడం జరుగుతుంది. అప్పుడు వెంకట్ వాంతి చేసుకుంటాడు. అంటే గంటలోపులోనే ఇదంతా జరగాలి. ఎందుకంటే రిపెల్లర్ ప్రభావం వల్లే వాంతి జరుగుతుంది. అంటే మధ్యాహ్నం పన్నెండు గంటలలోపే ఇది జరిగి ఉండాలి. వీటన్నిటిని బట్టి ఓ నిర్ణయానికి వచ్చి కారదకు పోను చెయ్యడానికి ప్రయత్నిస్తాడు అప్పుడే పిల్లా వస్తాడు. అప్పుడు రాత్రి పదెలా అవుతుంది ఈ వాక్యం చూడండి.)

గమనించగలరు

* తెరవెనుక అన్న ఆలోచన రాగానే వెంటనే స్ఫురించింది ఒక పేరు శ్రీనివాసపిళ్లై (5-1-81 59, 1) (ఆబ్రకదబ్రకకి 'తులసిదళం'లో అసలు పిళ్లై అన్నపేరు వ్యక్తి తెలియనే తెలియదు)
* నీ కూతురికి ఖేచరీ ముద్ర (26-3-81 60, 2) పట్టించమని ఫకీరు చెప్తాడు. ('తులసిదళం"లో కారదను ఫకీరు ఎప్పుడూ చూడనైన చూడలేదు.)

తులసి చనిపోతుందా?

చనిపోతుంది

1) - కాబట్టి తులసి మరణించటం ఖాయం రామ

గమనిక:- 21ప పేజీ పదకొండవ లైను తర్వాత ఇది చదువుకోవాలి.

ఇంక రెండు గంటల్లో నువ్వా, దార్కా, తులసి ముగ్గురూ మరణించబోతున్నారు. (20-8-81, 15, 3) (ఇక్కడ రెండు గంటలు అంటే ఆఖరు రాత్రి పన్నెండు గంటలకని అర్థం).

* (అ) గడియారం పదిన్నర కొట్టింది. ఇంకో అరగంటే. వెంకట్‌ని ఆపుచేయ్యడానికి ఇంకో అర ంట టైమ్ ఉంది. (20-8-81, 16 2) (అంటే పదకొండు గంటలకని అర్థం).

(ఆ) ఇలా ఎంతసేపు కూర్చోవాలి అని జయదేవ్ అడిగితే పన్నెండింటి వరకూ అని పిళ్లై జవాబు చెప్తాడు. అప్పుడు జయదేవ్ ఇంకో అరగంటలో తన మరణం ఎలా సంభవిస్తుంచని అనుకుంటాడు. (27-8-81, 64, 3) (అంటే అప్పుడు పదకొండున్నర అయిందని అర్థం వస్తుంది).

(ఇ) గడియారం పదకొండు కొట్టగానే వెంకట్ మెదడు నా సూచన్ల సమతు చెయ్యడం ప్రారంభిస్తుండని (27-8-81, 66, 3)లో పిళ్లై అంటాడు. అంటే ఇంకా పన్నెండు కాలేదని అనిపిస్తుంది.

(ఈ) తర్వాత ఫోను దగ్గరకు వెళ్లి పిళ్లై డయలు చేస్తాడు రాత్రి పన్నెండింటికి తన ఫోను మ్రోగడం చూసి

24 (b)

లాయరు విద్యాపతి విసుక్కుంటూ ఫోను అందుకున్నాడని (3-9-81, 10, 2) లో రాయబడింది. (అంటే అప్పుడు పన్నెండయిందని అనుకోవాలి).

(ఉ) తర్వాత గడియారం పదకొండున్నర అయినట్టు బి 'టంగ్'మని గంట కొట్టింది అని (3-9-81, 11, 2)లో రాయబడింది.

అసలు ఎప్పుడు ఏం జరిగాయో అంతా అయోమయం.

భజన చేపినా - తులసి తీర్థం చల్లినా! అయినా వొళ్లు ఇవస్నీ చేస్తారా - నాగరికులు. (16_4_81 61, 2) (బలవంతంగా పాఠకులను ఒక తప్పుడు అభిప్రాయానికి తిసుకుపచ్చి చివరకు దానికి విరుద్ధంగా ముగించడం మోసం కాక మరేమిటి?)

2) తులసి ఆర్నెల్ల వరకూ వుండదనీ, ఇంకో నాల్గు నెలల్లో కాష్మీరా నిద్రలేచి ఆమెని పీక్కు తినబోతున్నాడని (5_2_81 72, 1) లో రచయిత చెబ్తాడు.

3) నిద్రలేచిన వీడుకోజుల్లో ఆమెను పెక్కు తినబోతున్నాడనీ (19_2_81 60, 1) కూడా రచయితే చెబ్తాడు. (ఆసలు రచయితకు ఈ పాత్రను చివరికి చంపేద్దామనే వుద్దేశం వుందేమో అనిపిస్తుంది. పత్రికా కార్యాలయానికి వచ్చిన టెలిగ్రాంలు, ఫోను కాల్స్, వుత్తరాలు చూసి రచయిత 'జాలి'పడి చివరికి ఈ పాత్రని బతికించాడేమో అనిపిస్తుంది)

హిప్నాటిజం చేయబడిన వ్యక్తికూడా అబద్ధం చెబ్తాడా?

"నీ పేరు" జయదేవ్ నిద్రపోతున్న తులసిని అడిగేడు. తులసి హిప్నాటిక్ ట్రాన్స్‌లో వుంది....తులసి "కాష్మీరా" అని జవాబు చెబ్తుంది. (18_6_81 62, 3) తరువాత జయదేవ్ పోస్ట్‌హిప్నాటిక్ సజషన్ ద్వారా "నీకు మెలకువ వచ్చేక నీకు మనసుకు నచ్చిన టొమ్మగీస్తావు" అని

చెబా్తడు. తులసి ఆ విధంగానే ఒక మనిషి ఆకారంగల బొమ్మ గీస్తుంది. (18-6-81 64. 1) మరి బొమ్మగీయడంలో సక్రమంగా ప్రవర్తించి. ముందు జవాబు మాత్రం తప్పుగా చెప్పించడంలో రచయిత వుద్దేశమేమిటి?

బాగు బాగు:

మా కెలాగా సైంటిఫిక్ రీజనింగ్ అర్థంకాదు. కాష్మోరాకైనా మోడరన్ థింకింగ్ అలవడింది. టిస్తాలో వుంటే అమావాస్య, పౌర్ణమిల ప్రకారం, పట్నంలో ఇంగ్లీషు నెలల ప్రకారం లేపడం అలవాటయిందన్నమాట.

అదో గొప్ప విషయమా!

ఆ నలభయి ఏళ్ళ వయసులో కూడా అతడు అయిదుగురు స్త్రీలని సంతృప్తి పర్చగలడు. (5-2-81 71, 2)

పరస్పర విరుద్ధం:

నిజానికి పండిత్ ఇంటిదగ్గర ఇంకో రోగికి ట్రీట్ మెంట్ ఇస్తున్నాడు. ఆ రోజు ఏదో నోటికొచ్చింది, ప్రిమెచ్యూర్ ఎజాక్యులేషన్ అని చెప్పేసెను. (12-2-81 10, 2) (ఇంటి దగ్గర ప్రయోగాలు చేస్తున్నాడని చెబుతూ నోటి కొచ్చింది చెప్పేసెడనీ అనడం ఏమిటి?)

దీని భావమేమి వీరనాథా!

ఈ రోజు రాత్రి నువ్వు నీ భార్య దగ్గరికి నీ ఎడమ

చెయ్యి తిమ్మిరి ఎక్కి చల్లగా మారిపోతుంది (12-2-81 12, 1) (ఈ పదంలో ఎంత పెన్సారై ందో తెలీదు.)

ఏ విద్య ముందు?

(అ) మంత్రగాళ్ళకి గురువులు అన్నిటికన్నా ముందు నేర్పేవిద్య అరక్షణంలో ఆత్మహత్య చేసుకోవడం ఎలా అని (23-4-81 12, 1)

(ఆ) మంత్రగాళ్ళకి హిప్నాటిజం (అ పదం వాళ్ళకి తెలేదు) మొదటి పాఠంగా నేర్పుతారు గురువులు (23-7-81 16, 1)

ఇంతకీ దేవి విగ్రహం ఎక్కడ ఉన్నట్లు?

(అ) ఆ తరువాత ఆ కాగితాన్ని మడిచి తన జేబులో పెట్టుకొని, పక్కగదిలో ఉన్న దేవి విగ్రహం ముందు మోకరిల్లుతాడు. (12-2-81 13, 3)

(ఆ) లోపల విశాలమైన గది. మసక చీకటిగా ఉంది ఒక మూల నిలువెత్తు విగ్రహం ముందు దీపం మినుక్కు మినుక్కుమని వెలుగుతూంది. ఆమె దృష్టి, గది మధ్యలో ఉన్న పొడవాటి టేబిల్‌మీద పడింది. (12-2-81 16, 1)

మరో అద్భుతం

పిల్లలు ఉత్తరం చదివి శ్రీధర్, పెట్టెలోంచి బీజాక్షరాలు ఉన్న కర్ర తీసేడు. పదకొండు సంవత్సరాల క్రితం కొద్రాని చంపింది. (27-8-81 66, 2) ఒక్కసారి అంతా పొలో

మని వెనుక సంచికల్లోకి (8-1-81 16, 1) వెళ్తే, విషాచి ముఖల వెనుకనుంచి ఒక కర్ర - రాతి గదలా వున్నది తీసేడు. కొద్ది శరీరం పక్కన ఇది పడివున్నది. (మరి ఆ కర్ర విషాచి దగ్గర, శ్రీధర్ దగ్గరా ఎలావుందో! ఇందులో తప్పకుండా కాష్మోరా హస్తం వుండి వుంటుంది వెంటనే ఒక నిజ నిర్ధారణ సంఘాన్ని నియమించడం అవసరం.)

వెకిలి:

సిద్ధేశ్వరి ఆలయంలో వున్నప్పుడు తులసి "చూమంతర్, ఏల్డన్ జేమ్స్‌బాండ్, బైదిబై చార్లెస్ మీకు అన్నయ్యా" వంటి మాటలు, అమె జేమ్స్‌బాండ్‌లా సన్నగా విజిల్ వెయబోయి ఆడదాన్ని గుర్తొచ్చి మానేసింది, వంటివి వెకిలిగా వున్నాయి.

డాక్టర్లూ, ఒక్క మూడు క్షణాలు:

1) చిన్న గొయ్యితీసి, ఆ బొమ్మని నడుము వరకూ పాతిపెట్టాడు. అతడు ఈ పనిని చాలా సునాయాసంగా చాలా అనుభవజ్ఞుడైన డాక్టరు ఒక చిన్న టాన్సిల్స్ ఆపరేషన్ ఎంత సులభంగా నిర్వర్తిస్తాడో, అలా చేస్తున్నాడు. (29-1-81 13, 1 చివర)

(ఆహా! ఎంత బ్రహ్మాండమైన ఉపమానం!)

2) అతడి పెదవులు అస్పష్టంగా కదులుతున్నాయి. పుంత్రం పఠిస్తున్నాయిఅతడి మొహంలోఏభావమూలేదు.కళ్లు నిస్తేజంగా

వున్నాయి. ఒక డాక్టరు తన పనిని ఎంత ఏకాగ్రతతో చేసుకుపోతున్నాడో అంతే ఏకాగ్రతతో ఆ కార్యం చేసుకు పోతున్నాడు. (12-2-81 17, 3) (ఆహా! ఈ వుపమానంతో అసలు విషయం అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్టు స్పష్టమై పోతూంది.)

3) ఆమె చేతిని తీసుకుని, పళ్ళతో గోళ్ళని తీసేసేడు. ఆలాగే కాలిగోళ్ళు. వేళ్ళని దువ్వెనచేసి వెంట్రుకల్ని దువ్వేడు. నాలుగైదు వెంట్రుకలు రాలినయ్. జుట్టుని సంజీవామృతంచేసి బిగించేడు. ఒక డాక్టరు క్లిష్టమైన ఆపరేషన్ ఎంత ఏకాగ్రతతో చేసుకుంటూ పోతాడో ఆతడు తన పనిని అలా చేసుకుంటూ పోతున్నాడు. (13-8-81 67, 1) (అపరేషన్‌కి ఎంతో విజ్ఞానం, సమయస్ఫూర్తి! సహసం కావాలని ఇంతకాలం అనుకునె వాడిని సుమండీ, ఇలా గోళ్ళు కొరికేసి, జుట్టు దువ్వేసెంత సులభం అనుకోలేదు ఆపరేషన్ అంటే.)

ఇది పరిశోధనలో భాగమేనా?

చాలమంది అమ్మాయిలు చీరల్లోనే బావుంటారు, తులసి ఆలాకాదు. ఓ పొలరాయిని గుర్తు తెలియని గ్రీకు శిల్పకారుడు వీళ్ళ తరబడి నిద్రాహారాలు మాని చెక్కి నట్టుంది. (దీని తర్వాత వ్యాకాలకు పాత సంచికలు ఉన్నవారు 11-6-81 ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక 14వ పేజీ 1 వ కాలమ్ చూడండి. ఇది చదవదగిన

సహన (శ్రీ) మూస్తులకు జోహార్లు. రచయిత తను రాసిన ప్రతి అక్షరం పాఠకుని చదువు కోవాలను కుంటాడు. ఒక్క అక్షరం చదవకుండా దాటేసినా రచయితని అవమానించినట్లే. ఈ రచనల్లో ఇలాగ చదవలేని, చదవకూడని అక్షరాల కూప్పలు సగం పేజీలకు పైగా వున్నాయి. వాటన్నిటిని దాటేసి ఇవి మంచి రచనలు అని ప్రశంసించిన పాఠకులు ఆ రచయితని సగం అవమానించినట్లయింది.)

ఆ అందం డాక్టర్ని కళ్ళు తిప్పుకో నివ్వకుండా చేస్తూంది. (అదే సంచిక, పై వాక్యాలను అనుసరణగా.) (లేడి డాక్టరుకి నగ్నంగా వున్న స్త్రీ పెషంటునీ చూస్తే వుద్వేగం కలుగుతుందా! డాక్టరు వృత్తికే అవమానం.)

మరోకొన్ని వికారాలు.

ఈ విషయాల్ని చాలా సిగ్గుతో రాస్తున్నాను. ఇవి రాయకపోతే మీరు నమ్మరేమోననే వుద్దేశంతో.

1) "దార్కా - మంత్రగాడికి కావల్సినవి అనుకున్నప్పుడు దొరకవు. దొరికిన వాటితోనే సంతృప్తి పడ్డుకోవాలి. నిజంగా నీ దగ్గర సిరే లేదా?" దార్కాకి క్షణంలో అర్థమైపోయింది. మంత్రవిద్యలో ఏదీ క్షుద్రం కాదు. రెండు నిముషాల్లో నోపు ప్రక్షాళనమయింది. (22-1-81, 54. 3) (అర్థం కాలేదా!?)

2) క్షుద్రకర్మలన్ని స్త్రీ పురుషుల జననేంద్రియాల

మీద జరుగుతాయి. అతడు దార్కాని వుత్తర దిక్కుగా నిలబెట్టాడు. ఆరడుగుల దార్కా నగ్నంగా అలా నిలబడి వుంటే ఒక గ్రీకు శిల్పం నీలబడినట్లు వుంది. (అదే సంచిక.)

3) అతడి పురుషత్వాన్ని చూసి ప్రకృతి కూడా అతడితో రమించాలని బుద్ధిపుట్టింది కాబోలు. దక్షిణం నుంచి గాలి రివ్వున వీచి అతన్ని స్పృశించి సంతృప్తి పొందుతూంది. అతడిని అలా చూసి విషాచి అనుకున్నాడు - ఈ యువకుడు పదహారేళ్ళకే ఇలా వున్నాడు. ఇరవై దాటితే ఇంకేమైనా వుందా? మంత్రగాడవుతున్నాడు కాబట్టి భయపడ్తారేమో గానీ లేకపోతె బిస్తా గ్రామపు యువతులు ఇతణ్ణి ఇలా బ్రతక నిచ్చేవారా? - అతడికి నవ్వొచ్చింది. ఈ యువకుడు ఇప్పుడు నాగరిక ప్రపంచం లోకి వెళ్తున్నాడు. అక్కడి స్త్రీలకు ఇతడి మంత్రశక్తుల సంగతి తెలియదుగా మరి ఇతన్ని ఇలా వుంచుతారా? - ఏమో - నాగరిక ప్రపంచంలో నైతిక విలువలకి ప్రాధాన్యత ఎక్కువటగా - చూడాలి. (అదే సంచిక)

4) దార్కా - అవసరం అయితె తప్ప స్త్రీని నువ్వు అనుభ - (జుగుప్సాకరమైన ఈ కాష్మోరా తంతుని అనివార్యకారనాలవల్ల ఎడిట్ చెస్తున్నాము - సం॥) (అదే సంచిక)

ఇంక ఇందులో ఎడిట్ చేసేదేముంది? ఇదేనా సంఘానికి వుపయోగపడే రచనలు?

రచయితకు ;

భగవద్గీత పుస్తకం లో డ్రైబ్బవ పేజీ చింపబడలేదు కాబట్టి అరవైవ పేజిలోదే అఖరి ఆపరేషన్ (6-1-81, 96, 2) (వాక్యం సరిగాలేదు. ఆపరేషన్‌కి నిర్ణయించిన కాయితాల్లో ప్రింటెడ్ పేజిలు చింపి, ఆ స్థలాల్లో తులసికి చేసే ట్రీట్‌మెంట్ తాలూకు కాయితాలు అంటించినట్లు ఆని చదివి గ్రహించిన వెంటనే చింపివేయబడ్తున్నట్టు రచయిత భావన, అలాగే ఆరవదె అఖరుది కాబట్టి ఆరవైయ పేజి వరకే ప్రింటేడ్ కాయితాలు చింపబడ్డాయి. తర్వాత నుండి ప్రింటెడ్ కాయితాలు చింపబడలేదు ఆని రచయిత చెప్పి వుంటె సరిగా అర్థం అయ్యేది.

తప్పులు:

* రైల్వేవాసు రైళ్ళు తుడవడం అనేది రోజూ చేస్తుం టారు. అంతేగాని బూటు ఎత్తగానే చేతబడికి సరిపడే మట్టి చేతిలోకి వచ్చేసేంత ఎప్పుడూ పేరుకుపోదు. (22-1-81 57, 1)

* శ్రీనివాసపిళ్ళై ఆపరేషన్ సిక్స్ భగవద్గీత నూట పదకొండవ పేజీ అంటే వెంకట్ అరవైవ పేజీతీసి చదువుతాడు. ఇదేమిటో అర్థంకాదు.

* దార్కా సిద్ధేశ్వరి ఆలయంనుండి తనను రక్షించినది లక్ష్మి అనుకుంటాడు కాని తనపేరు లక్ష్మిఅని ఎప్పుడూ తులసి చెప్పలేదు కాలేజీకో మొదట మాట్లాడినప్పుడు

కూడా. మిగతా అమ్మాయిలంతా వాళ్లందరిపేరూ లక్ష్మి అన్నట్టు చెప్పారు.

* జయదేవ్ గది మేడపైన ఉంటుంది. పిల్లి తరచు జయదేవ్ ఇంటికి అతడు లేనప్పుడు మారు తాళంచెవి సహాయంతో తీసి ప్రవేశించి, వెళ్లిపోతూంటే ఇంటి ఓనరు పట్టించుకోనే లేదన్నమాట.

* వెంకట్ ఇంట్లో కూర్చొని వున్నాడు ముగ్గురూ. ఎవరి ఆలోచనల్లో వారున్నారు. శ్రీధర్‌కి ఇంజక్షనిచ్చి నిద్రపుచ్చాడు వెంకట్. శ్రీధర్ చాలా కదిలిపోయాడు. (30-7-81 10, 2) అని తర్వాత శ్రీధర్ ఎప్పుడు కేచింది వివరించరు. తరువాత ఎప్పుడో ఎక్కడో దర్శనమిస్తాడు.

* చివరలో జయదేవ్ వెంకట్‌ని హిప్నటైజ్ చేసినప్పుడు తులసికి 'చందమామ' పుస్తకం చూపించినట్టనిపిస్తాడు. కాని నిజానికి తులసే ఆ పుస్తకం టేబుల్ మీదనుంచి తీసుకుని చూస్తుంది. (4-6-61 24 3)

* సిద్ధేశ్వరి ఆలయంలో తులసి రెండవసారి ప్రశ్న అడిగిందో లేదో, ఉంగరం హుండీలో వేసిందో లేదో, తర్వాత ఏం జరిగిందో వివరాలేమీ లేవు.

* జయదేవ్ చివరలో పండిత్‌ని హిప్నటైజ్ చెయ్యడానికి వీలుగా వెనక్కు వాలుతాడు, కాని వెనక్కి వాలితే నోటికీ రాయికీ మధ్య ఎడం దగ్గరవుతుంది కాని దూరం కాదు. ఎడం కావాలంటే ముందుకి వంగాలి. వళ్లిద్దరూ

(జయదేవ్, పండిత్) వెర్రివాళ్ళు అనుకోవాలి, వాళ్ళ ప్రాణాల్నే రక్షించుకోవాలంటే పండిత్ కుర్చీ ఈడ్చుకుంటూ వచ్చి జయదేవ్ కుర్చీని ఒక్క తాపు తంతే ఆ రాయి ఏం చెయ్యలేదుగా. తులసి డిళ్ళంలోకూడా పిళ్ళైని కుర్చీకి కట్టేసి నప్పుడు పక్కకి గట్టిగా ఊగివుంటే కుర్చీ పక్కకి పడిపోయేదే, అప్పుడు పిచ్చి ఎక్కాల్సిన పనేలేదు.

* పిళ్ళై కొండపలమీదకి వచ్చేసెటప్పటికి స్మశానంనుండి గబగబా వెంకట్ ఇంటికి పచ్చేస్తాడు. (తూలుతూ లోపలికి ప్రవేశించి, పక్కమీద వాలిపోయాడు.) (1-10-81 69, 1) అటువంటివాడు తలుపులేసుకుంటాడా? (కర్చీఫ్ అడ్డంపెట్టుకుని అతడు ''తలుపులు నేనే తీసేను. దాంతో ఒక్కసారి లోపలిగాలి బైటకి వ్యాపించింది'' అని పండిత్ అంటాడు. (అదే సంచిక) ఇంతగా కొంపలు మునగనప్పుడే తలుపు లేసుకోకుండా సరాసరి పక్కమీద వాలిపోయాడని దార్కా పిళ్ళై ఇంటికి వెళ్ళినప్పుడు రాసెను (25-6-81 21, 1) ఎలావీలైతే అలా రాసెయడమేనా?

* తులసిని వెతకటానికి దార్కా అన్ని కళాశాలలు వెదుకుతాడు. అసలు తులసి చదువుకుంటూన్నదని ఎలా ఊహించేడు?

* దార్కా అప్రతిభుడయ్యాడు. తమ ప్రశ్న వ్రాస్తూ వుండగానే ఆ చివర కూర్చున్న ఆమెకి అది ఎలా తెలిసింది? (12-3.81 16, 2) (ఇది పూర్తిగా తప్పు. సమా

ధానానికి కొద్ది సమయం పడుతుంది.)

* జయదేవ్ సైక్రియాటిస్టుకాదు. అతడే కాని ఆ బొమ్మని మరి కొంతసెపు చూసి, ఎనలైజ్ చేసివుంటే ఓ అద్భుతమైన రహస్యం బైటపడి వుండేది. (25-6-81 (దీనిలోని రహస్యం నిజమైనదేమో ననిపిస్తుంది, కానీ చివరికి అపోహ అయినప్పుడు రహస్యం అని చెప్పడం పాఠకులను తప్పుదోవ పట్టించడమే.)

చిత్రమే!

ఎలక్ట్రానిక్స్‌లో అపారమైన జ్ఞానం ఉన్న శ్రీనివాస పిళ్లైకూడా కాష్మోరా అనే క్షుద్రశక్తి వుందని సమ్మతాడు. అది చిత్రమే!

జయదేవ్ తులసిని దాచేసెడన్నది నిర్వివాదాంశం. ఎంత దూరం తీసుకెళ్లగలడు? మానవాతీతశక్తి అయిన కాష్మోరా తులసి ముల్లోకాల్లో ఎక్కడున్నా పట్టుకుంటుంది. తులసి మరణాన్ని సామాన్యుడైన జయదేవ్ ఆపగలడా? (11-6-81 14, 3)

ఇతరములు

* తులసిదళం చివరలో ఒక చిన్నారి పాపని ఇరవై రోజులపాటూ దారుణంగా బాధపెట్టిన ఆతడి ఎలక్ట్రానిక్స్ పరిజ్ఞానాన్ని అతడు శాశ్వతంగా మర్చిపోయాడు అని రాయడం జరిగింది. కాని తులసిలో తిరిగి తన జ్ఞానంతో

పిల్లలు ప్రత్యక్షమయ్యాడు. ఇందులో ఏది సరిచ్చైన దనుకోవాలి?

* ఎయిర్ పోర్టునుంచి కారోల్లవస్తూ గోచీపెట్టుకొని, వళ్లంతా రక్తంతోవున్న దార్కా-చేత తులసిచేయి చూపించుకోవడం, తులసిమాట చవకబారుగా వున్నాయి.

* దార్కా తులసిగోళ్లు. జుట్టు పీకుతుంటే కారద అంతా చూసెనంటుంది. (13-8-81 68, 2) నిద్రనుండి లేచిన తులసి ఆ చీకట్లో తనని చూసి భయంతో తొందర పడి అని (13-8-81 67, 1) లో రాయడం జరిగింది. అటువంటప్పుడు కారద చీకట్లో ఎలా చూడగలుగుతుంది?

* ఈ రచనల్లో పాత్రలు కోన్ని చూడవు. కాని వాటిని రచయిత మనకి వివరిస్తాడు వివరించి అదికాళ్లు వాళ్లు చూస్తున్నది అని అంటాడు. తరువాత. వాళ్లకి పట్ట నప్పుడు మరకెందుకు చెప్పడం చెప్పండి. ఉదాహరణగా రెండు చిత్తగించండి.

1) అప్పటి వరకూ ఉన్న నిశ్శబ్దంలోంచి అంత శబ్దం రావటం ఎవరికయినా ఒళ్లు గగుర్పొడిచేదిలావుంది. అయితే స్మశానంలో ఎవరూ దాన్ని పట్టించుకోలేదు. (10-9-81 13, 3)

2) అతడు వాచీ చూసుకున్నాడు. రెండయింది పై౦ చూస్తూ అతడు ఉలిక్కి పడ్డాడు. వాచీలో ఉన్న తారీకునీ చూసి, తన కళ్లనీ తను నమ్మలేక పోతున్నాడు.

కొష్మార లేచిన రాత్రి తాలూకు తేదీ ముందుకు జరిగిపోయి, రెండురోజులైంది. అంటే .... అంటే దాదాపు అరవై రెండు గంటలపాటు తను స్పృహతప్పి ఉన్నాడా? ఆ స్మశానంలో .... తిండిలేక - నీళ్ళులేక....అరవై రెండు గంటలపాటూ....ఇంపాజిబుల్. అదికాదు అతడు ఆలోచిస్తున్నది - తన కూతురి మరణం గురించి. (16-7-81 12, 2)

(బలే బావున్నాయి కదూ!)

* పండిత్ కాలేజిలో బాబాల గురించి చెప్తాడు. ఆ విషయాలు హేతువాదులు ఎప్పట్నుంచో నోరు నొప్పి పెట్టి టట్టు తలబొప్పి కట్టేటట్టు మొత్తుకుని మరీ చెబుతున్నారు. ఇప్పుడు కొత్తగా చెప్పడం ఎందుకు?

* లింకన్, కెనడీ కబుర్లు హైస్కూళ్లలు పిల్లలకు ఖాళీ సమయంలో చెప్పాల్సినవి. వాటి గురించి ఓ లెక్చరర్ పైనలియర్ బి. యస్సీ. స్టూడెంట్స్‌కి చెప్పక్కర్లేదు. అందులోనూ ఒకే ఒక సంఖ్య తప్పని చెప్పారు. మిగతా వన్నీ సరియైనవేగా.

* (5-2-81 71, 3) లో ఆర్నెల్లూ మీ దగ్గర ట్రీట్‌మెంటు తీసుకుంటాను. ఆర్నెల్లలో మన తులసికూడా గ్రాడ్యుయేటు అయిపోతుంది అంటాడు. ఈయన ట్రీటుమెంటుకి, ఆమె గ్రాడ్యుయేషన్‌కీ సంబంధమేమిటో తెలియదు.

* (26-2-81 59, 3) లో శారద వరద బాధితుల సహాయార్థం డొనేషన్‌లు వసూలుకు బయలుదేరుతుంది. కాని

అప్పుడు వరదలేమి రాలేదు

* తులసి మరణానికి ఇంకా నలభై రోజులున్నదన్న ఆనందం అని (23-4-81 11, 1) లో అని, రచయిత స్వయంగా (23-4-81 15, 2) లో కాష్మోరా నిద్రలేవ టానికి సరిగ్గా ఇరవై రోజులుంది అప్పటికి అని అంటాడు. ఇదెక్కడి విడ్డూరం!

రచయిత తప్పులు + ప్రచురణలో అవకతవకలు.

1) దార్కా ఇంకా గమనిస్తూనే వున్నాడు. ఇనుము బాగా కాలిన తరువాతె దెబ్బవెయ్యాలని వాడికి తెలుసు (5-2-81, 72. 1) ఇక్కడ వాడికి బదులుగా అతడికి అని వుండాలి.

2) (26-3-81, 56 3) లో చివరి వ్యాకం ఇలా వుండాలి - ఆ పాకెట్‌గాని, విడిపోతె ఆ శవాన్ని పాతి పెట్టిన రేడియో ధార్మిక శక్తికి స్మశానంలో ప్రవెశించిన వాళ్ళు కూడా శవాలుగా మారుతారు.

3) మూడొరోజు వుండకూడ దన్నది ఆచారం (8-1-81, 15 1) మూడోరొజు బదులు మూడొవాడు అని వుండాలి.

4) దార్కా, వెంకట్, తులసి ఆతడు ప్రశ్నలడగటాన్ని చూస్తున్నారు (23-7-81, 14, 2) తులసి కాదు కాదద అని వుండాలి.

5) వెంకట్ మోకాళ్ళ మీద పంగేసు (1-10-81, 63. 2) వెంకట్ కాదు పండిత్ అని వుండాలి. ఆలాగే మూడవ కాలమ్‌లో కూడా.

కామెంట్స్ :-

* చికటి విడిపోతె ప్రెత్మాత్మలు వెల్ళిపోతాయి. త్వరగా పటించు అంటూ మంత్రం చెప్పాడు (ఎంత కష్టపడినా ఈ మంత్రం వీమిటో దొరకలేదు - రచయిత.) (12-1-81, 51, 2) (ఎవరది, రచయితకు మంత్రం చెప్పకుండా పాఠకులకు మహత్తర మంత్రోపదేశం జరగకుండా చేసింది? ఎళ్ళకి చేతబడి పట్ట! వాళ్ళని కాష్మోరా పీక్కుతిన!!)

* ఎవరన్నారు కాద్రా ప్రపంచంలో కెల్లా గొప్ప మంత్రగాడని దార్కా నిశ్చయంగా అతడి కన్నా గొప్పవాడు. (12-2-81, 18, 3) మేమేమీ అనలేదే! అన్నదీ రచయితె, కాదన్నదీ రచయితె.)

* ఇవన్ని దేముడు సృష్టించినవి. అయినా దెయ్యానికి సాయంచెస్తాయి. కారణాలు అన్వేసించాలంటే మంత్ర, శాస్త్రాని మరింత మథించాలి. (9-4-81, 62, 2) (మళ్ళి ఇటువంటి రచనలు చేసి మమ్మల్ని మరింత మౌఢ్యంలోకి దింపకండని రచయితకి మనవి)

* బొమ్మ పడింది ఓ నీటిగుంట పక్కన నీటికి కొన్ని అంగుళాల దూరంలో బొమ్మకి నీరు తగిలి వుంటే ఆ బొమ్మ శిథిలమయి వుంటే దాన్ని అవహించిన కాష్మోరా వీమయి

వుండేదో? నీరు ఇస్మాయిల్‌ని చంపిన నీరు అప్పుడు పొంగింది. పొంగి ఇస్మాయిల్‌ని చంపింది. ఇప్పుడు కుదించుకు ంటుంది. తనలో తనే రెండు నిముషాల తర్వాత అక్కడేమీ లేదు. నీరున్న తడికూడ లేదు. (11-6-81, 1?, 3) (బోమ్మ పడింది భిస్తా స్మశానం నీటిగుంట దగ్గర. ఇస్మాయిల్ చనిపోయింది హైదరాబాదు స్మశానంలో రెండు స్మశానాలకి తెడా తెలియట్లేదు రచయితకి.)

* మీకు తెలియనిదేముంది ప్రొఫెసర్, భార్యని సంతృప్తి పర్చలేకపోతె అడ కుక్క కూడా గౌరవించదు (5-?-81, 71, 3) (ఒక లెక్చరర్ అన్నదగ్గ స్థాయేనా ఇది?)

సినిమా టిక్ టర్న్స్:

శ్రీనివాస పిళ్లై అపరేషన్ సిక్స్‌కి సూచన ఇచ్చి తిరిగి అదేరోజు కొద్ది సమయం తర్వాత "డిడ్ యూ కంప్లీటు అపరేషన్ సిక్స్" (30-7-81, 14, 1) అంటాడు. అంటే అపరేషన్ సిక్స్ పూర్తిచేసేవా అనా? మేటరు చదివినా అనే అర్థంలో తీసుకుంటే అన్ని రోజులు (సుమారు నాలుగు రోజులు) ముందుగా ఎందుకు చెప్పడం? కేవలం ఇది అక్కడ వున్న జయద్వేకి కూడా ఇవ్వడం కోసమే. ఇటు ంటి సినిమా టిక్ టర్న్స్ చాలా ఉన్నాయి ఈ రచనల్లో. ముందు ముందు సినిమాగా తయారవు తుందని కలగంటూ రాసినట్టున్నాయి ఈ రచనలు -

ఈ టర్నిలూ, ఇందులో వర్ణింపబడిన దారునాలు చదువు తూంటే,

మోసంతో కూడిన పెన్షన్ :

ఒక మనిషి, మరో చనిపోయిన మనిషిని తనలోకి ఆహ్వానించి ఆ మనిషిలాగే మాట్లాడాలనీ, ప్రవర్తించటాన్ని దెయ్యం పట్టటం అంటారు అని ఒక డాక్టరు పాత్రద్వారా చెప్పిన దానినిబట్టి కాశ్మీర (విద్యాపతి మనవరాలు) మరణాన్ని చూసిన తులసి తర్వాత ఆ కాశ్మీరనే తను ఆహ్వానించి ఆలా ప్రవర్తించింది. ఆమె పేరు కాశ్మీర అని చెప్పుండాలి కాని 'కాష్మీర' అని రచయిత రాస్తూంటాడు. కాష్మీరా గురించి తులసికి ఎక్కువగా తెలియదు ఎక్కువగా తెలియనిదానిని ఎవరూ ఊహసిక బలహీనులు ఆహ్వానించరు. అతిగా పరిచయం ఉన్నవాళ్ళనే ఆహ్వానిస్తారు. మెట్రోనోమ్ ట్రీట్ మెంట్ అయిన తర్వాత ఆమె కాశ్మీరని ఆహ్వానించిందని రచయిత చల్లగా చెప్తాడు. (13-8-81 66, 2) రచయిత పెన్షన్‌కోసం పాఠకులను తప్పు తోవ్రత పట్టించాడు. ఈ పాప వయస్సు పదకొండు సంవత్సరములు. ఈ సదుపాయముకోసమే కాష్మీరాని పదహారు సంవత్సరములకు కాకుండా పదకొండు సంవత్సరములకే కొద్ది ఎర్లీగా లేపేసారు. దీనివల్ల కాష్మీరా అసంతృప్తిచెంది సమాధిలోకి వెళ్లి మళ్ళీ తిరిగి తులసిని గృహిణిగా ఉన్నప్పుడు ఆవహించడం జరుగుతుంది. అంచేత

తులసికో విజ్ఞప్తి:

వీమండి తులసిగారూ (రచనలోని పాత్ర) మీరు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడ ఉన్నా తక్షణం మా ఆంధ్రప్రదేశ్‌ని విడిచి వెళ్ళిపోవలసినదిగా కోరుచున్నాను. మళ్ళీ ఈ కాష్మోరా సంత మేం భరించలేం.

ఇంతకీ కాష్మోరా మగా? ఆడ?

(ఈ అనుమానం సన్ను పగలు, రాత్రి పీక్కు తింటుం దంటే నమ్మండి.)

(ఆ) కొద్ది మరణంతో కాష్మోరా అసంతృప్తుడై (మగ) నిద్రలోకి జారుకున్నాడు. (15-1-81 59, 1)

(ఆ) దీర్ఘ నిద్రనుంచి కాష్మోరా నిద్రలేచి వుంటుంది. (ఆడ) (2-4-81 76, 2)

(ఇ) తులసిని చంపటంకోసం కాష్మోరా లేచి వుంటుంది. (ఆడ) (2-4-81 76, 3)

(ఈ) కాష్మోరా అసంతృప్తుడై నిద్రపోయాడు. (మగ) (2-4-81 78, 3)

సెక్స్ విభాగం

* లే దార్కా ఇలా దక్షిణం దిక్కుగా కూర్చో. నీ నగ్న శరీరాన్ని ఈ ప్రేతాత్మలు సరిగ్గా చూడనీ. (22-1-81 54, 2)

* క్షుద్ర కర్మలన్నీ స్త్రీ పురుషుల జననేంద్రియాల మీదే జరుగుతాయి. (అదే సంచిక)

* ఆతడి పురుషత్వాన్ని చూచి ప్రకృతికూడా ఆతడితో రమించాలని బుద్ధిపుట్టింది కాబోలు. దక్షిణం నుంచి గాలి రివ్వున లేచి అతని స్పృశించి సంతృప్తి పొందుతూంది. (అదే సంచిక)

* మా గ్రామంలో సంవత్సరాని కొకసరి వచ్చే తంత్రా మస్యానాడు స్త్రీలు విప్పసారతాగి నగ్నంగా పూజచేస్తారు. మంత్రగాళ్లు అత్యంత శ్రద్ధతో కొలిచేది స్త్రీ జననాంగాన్ని ఆరు కపాలాల్ని అమర్చి, దానిపై స్త్రీని నగ్నంగా కూర్చోబెట్టి పూజచేస్తే క్షిత్ ప్రసన్నురాలవుతుంది. ఆ రోజు స్త్రీలు ఆదిశక్తులవుతారు. మంత్రగాడి అనుగ్రహం సంపాదించటంకోసం ఒకరిమీద ఒకరు పోటీపడి క్షుద్రదేవత తమని ఆవయించినట్టు భ్రమిస్తూ నాట్యం చెస్తారు. నిజమైన మంత్రగాడికి ఈ భ్రమల గురించి, ఇవన్నీ తెలుసు, అతడు తన కావలసిన స్త్రీని ముందే ఎన్నికచెసి పెట్టుకుంటాడు. (19-3-81 61, 3)

* ఇక తులసిదళంలో బ్లాక్‌మాస్ అంతా పెక్స్.

కాష్మోరా ఉందా?

ఎన్నోవేల సంవత్సరాల తర్వాత కాష్మోరా నిద్రలేచాడు. లేచాడన్నది నిస్సంశయం. లేకపోతే కార్ర రక్తం పీల్చి వేయబడదు. క్షుద్రదేవత లేచి, అసంతృప్తితో వెళ్ళిపోవటం

జరిగిందంటే రావటం వరకు నిజమేగా (8_1_81, 13. 1)
(ఇవి ఏ పాత్ర పలకలేదు. రచయితే స్వయంగా వివరిస్తాడు.
కాబట్టి రచయితకి వీటిపై నమ్మకం ఉంది. కాని ఎవరి
'వత్తడి' వల్లో ఈ రచనల మొత్తంలో ఒకే ఒక చోట
అనిశ్చితంగా పలుకుతాడు - కాష్మోరా వుండవచ్చు. లేక
పోవచ్చు. (24_9_81, 67, 2).

దారా ఉత్తరం

ఇక దార్కా రాసిన ఉత్తరం పెద్ద జోక్ అనిపిస్తుంది. ముందునుంచీ తులసిని కాష్మోరా పీక్కు తింటుంది. అన్ని వాడు కాస్త జ్ఞానోదయం అయిన తర్వాత కాష్మోరాని ఎదుర్కొనడానికి బయలుదేరుతాడు. అప్పటికి తులసి బతుకుతుందన్న నమ్మకం వుండదు. (ఓ కాష్మోరా! నిన్నెదిరించే శక్తి మాకు లేదు. నిన్ను ప్రార్థిస్తున్నాను, ఆ ప్రార్థనలో ఆజ్ఞాపించే శక్తి కూడా ఉంది సుమా! ఈ తులసిని నీతోపాటు తీసుకుపోయేముందు బాధ పెట్టకు. జ్వరంచేతగాని, దిష్టిచేతగానీ, రక్తముచేతగానీ, గాలి చేతగానీ, బాధపెట్టకు. బ్రతికిన వీడు రోజులూ ప్రశాంతంగా బ్రతకనీ ఇది ప్రార్థన - మంత్రపు ఆజ్ఞ) (23-7-81, 14,1)ఆటువంటివాడు తులసికి ఉత్తరం రాసి తిరగబడు అనడం అర్థంలేదు జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ వుత్తరం అసలు రచనలో భాగం కావని, ఈ మధ్య ఈ రచనలపై వస్తున్న విమర్శల కారణంగా ఉత్తరాన్ని రచన ముందు వెనుకలు కొద్దిగా మాప్పుచేసి, చొప్పించారేమోననే అనుమానం కూడా కలుగకమానదు.

ఈ ఉత్తరంలో వుదహరించిన సదరు 'జనం' ఎవరో సులభంగా గ్రహించవచ్చు.

ఈ ఉత్తరంలో నాలుగు తప్పులు దొర్లాయి :-

1) "నేనా కోర్కె కోరతానని చెప్పాను కదా" అని అంటాడు. కాని ఏప్పుడూ ఏ కోర్కె గురించి రవనకో లేదు.

2) "నీకు ఈ వుత్తరం రాసిన దార్కా ఏలా చేతబడి చేసేడు అని ప్రశ్నించవచ్చు" అని అంటాడు. దీనికి రెండు రకాలుగా అర్థం చెప్పుకోవచ్చు. తులసికి చేతబడి చేసినట్టి ఒక అర్థం. అయితే ఈ తులసికి దార్కా ఎప్పుడూ చేతబడి చెయ్యలేదు. రెండవ అర్థంలో మరెవరికైనా చేతబడి చేయడమనేది దానికి మూడవ తప్పు చూడండి.

3) "ఎక్కడో స్మశానంలో ఓ బొమ్మని పాతిపెడ్తే ఇక్కడ మనిషి రోగంతో బాధపడటం చేతబడి అట! నవ్వాలో ఏడవాలో తెలియటం లేదు'' 'చేతబడి చెయ్యవలసిన వ్యక్తికి నోటీద్వారా ఏదైనా తినిపించకుండా చేతబడి సాధ్యం కాదు' అని అంటాడు. అయితె అంతకు ముందు "ఏం'' నోట్లో పోసి టికెట్ కలెక్టరు మీద చేతబడి చేయడానికి స్మశానానికి వెళ్ళాడో, "ఏం' నోట్లో పోసి మరో తులసి మొక్క బొమ్మని స్మశానంలో పాతాడో, "ఏం" నోట్లో పోసి అబ్రకదబ్ర భార్యమీద పాతాళకుట్టి ప్రయోగించాడో, ఆవిడ "ఏం" తాగకుండానే ఎలా మంచం పట్టిందో తెలీదు. అతడు నవ్వాలో ఏడవాలో మీరే చెప్పండి.

4) "తిరుగబడి" లేదని రచయిత ఉపసంహారంలో ఓ పాత్రద్వారా చెబ్తే. మరి దార్కా ఆచార్యుల మీద ఎలా

తిరగబడి చేసేవో తెలీదు. ఆ ఆచారి ఎలా మరణించాడో కూడా తెలీదు.

రచయిత తప్పులు ;-

(ఒక తప్పు కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తే మరి కొన్ని తప్పులు దొర్లాయి.)

1) చేతబడి చేయగల్గిన వాళ్ళు ఈ భూమి మీద లేరని వ్రాసిన ఉత్తరం అని (1-10-81, 67, 1) లో అనడం జరిగింది. కాని ఉత్తరంలో మాత్రం లేరని ఎక్కడా అన్లేదు.

2) దార్కా పేరుని ఆమె పేరుతో జత చేస్తారేమోనని జయదేవ్ వణికిపోయాడని రచయిత అంటాడు. నిజానికి ఆపని చేసినదెవరో ''తులసి'' రచన చివరి పేజీ చదివితే తెలుస్తుంది.

3) ఇరవయ్యేళ్ల వయసులో చక్కగా పెళ్లి చెసుకుని అని (1-10-81 68, 1) లో అనుకుంటాడు జయదేవ్. కాని తులసి వయస్సు ఇరవై ఒకటి దాటిండని పుట్టినరోజు పార్టీకి ముందు కారద వెంకట్‌తో అంటుంది. పాఠకుల టెలిగ్రాం శుభాకాంక్షలు, ఎడిటర్ స్వయం శుభాకాంక్షలు పెద్ద పెద్ద అక్షరాల్తో ముద్రించడం గుర్తు లేదా!? మర్చిపోయారా?

4) ఎవడో ఒకడు అంటాడు. ఈ ఉత్తరం పాపులారిటీ కోసం సృష్టింపబడిందని (1-10-81, 68, 1) లో రాయడం

జరిగింది. ఇక్కడ 'పాపులారిటీ' అన్న పదం వుపయోగించడం తోటే ఈ ఉత్తరం తర్వాత జతచేసి వుండవచ్చు నన్న అనుమానం బలపడుతుంది. ఎందుకంటే రచనలో 'పాపులారిటీ' ఎవరికీ వర్తించదు. ఈ పాపులారిటీ అనేది రచనలో ఎందుకు వుపయోగించారో కొద్దిగా ఆలోచిస్తే అర్థమవుతుంది.

ఉపసంహారం తంతు

* ఉపసంహారంలో చేతబడి గురించి ఒక పాత్ర ఆడిగితే మరోపాత్ర పిల్లలని సాకుగా చెబుతుంది, చేతబడి వుందో లేదో చెప్పకుండా.

* ఇక కాష్మోరా కిచ్చిన సైంటిఫిక్ రీజనింగ్ కాష్మోరాకే తెలియాలి.

* "గొంతులో ఇన్ఫ్రాసానిక్ తరంగాలు, కంట్లో లేసర్ భీమ్స్ అసాధ్యం కాబట్టి ఆలాటి మంత్రగాళ్ళు లేరని ప్రజలకు నమ్మకం కుదిరేలా చెయ్యాలి" అంటాడు రచయిత ఒక పాత్రద్వారా అయితే రచనలో చేసినదేమిటి? అలాటివి వున్నాయేమోనన్న అపోహ కలిగించేటట్టు పేపరు కటింగులు, పుస్తకాల్లో రిఫరెన్సులు చూపడం జరిగింది. ఈ రచన చదివిన వాళ్ళు అవి వున్నాయనే అనుకుంటారు. అసలు రచయితకు కనీస నిజాయితి అనేది వుందా అని అనుమానం కలుగుతుంది.

* ఈ కబుర్లలో ఆకస్మాత్తుగా రచనల మీద చర్చ

జరుగుతుంది. ఆ పాత్రలకీ ఈ రచన గురించి ఎలా తెలుస్తుందో అర్థం కాదు.

* 'క్రింది తరగతి వాళ్లూ, గ్రామాల్లో వుండే వాళ్లూ, మానసికంగా బలహీనమైన వాళ్లు ఇంకా ఈ క్షుద్రశక్తుల్ని మరచిపోలేదు. ఏం వ్రాసినా వాళ్ళ గురించే వ్రాయాలి' అంటుంది ఒక పాత్ర.

క్రింది తరగతి వాళ్లు ఉదయం నుండి రాత్రి వరకు కూటికోసమే అవస్థలు పడ్తారే వాళ్లు 'ఈ రచనల్ని' చదువుతారా!

గ్రామాల్లో వుండే వాళ్లున్నారు - వాళ్లలో ఎంత మందికి 'అక్షరం' అంటే తెలుసు?

ఇక మానసిక బలహీనులు - వాళ్ల మీద ఈ రచనలు ఎటువంటి ప్రభావాన్ని కలిగించాయో అభిప్రాయ సేకరణ చేస్తే తెలుస్తుంది.

ఈ ఉపసంహారంలో జయదేవ్ (రచనలో ఒకపాత్ర రచనలో కనీసం రచయిత పాత్రాకూడా కాదు) ఉన్నట్టుండి 'ఈ రచన నిజానికి వీరికోసమే' అంటాడు. రచనలోని పాత్రకు ఆ రచన గురించి ఎలా తెలుస్తుంది? రచయిత చెప్పదలచుకుంటే ముఖాముఖి చెప్పవచ్చుగా, కొద్ది సేపు పాత్ర ముసుగుతో మరి కొంత సేపు ఆ ముసుగు తీసేసి మాట్లాడే బదులా!

ఉపసంహారం చివరలో జయదేవ్ (ఒక పాత్ర) తనలో తను ఇలా అనుకుంటాడు. "చరిత్రలో ఏ రచయితా ప్రజల్ని కన్విన్స్ చేయటానికి ప్రాయలేదు. తాను నమ్మిన దాన్ని ప్రాసేడంతే. తెలియనిది ఎంతో వున్నది. వున్న ప్రతిదాని వెనుకా హేతువాదం వుంది. మనిషి దానిని సాధిస్తాడు. అంతవరకూ ఆ పేరుచెప్పి తెలిసైనవాడు ఈ మూడనమ్మకాల్ని (ప్రతి దాని వెనుకా హేతువాదం వున్నదని రచయితే పప్పుకుంటుంటే మళ్ళీ మూఢనమ్మకం ఎలా అవుతుంది?) కాష్ చేసుకుంటాడు. దాన్ని తప్పించటమే రచయిత ఆశయం అయివుండాలి. అతడు చెప్పదల్చుకున్నది ఇది - అర్థం చేసుకోలేకపోతే అది....(ఒక పాత్ర రచయితకు హక్కాల్తా పుచ్చుకోవడం నిజంగా ఆశ్చర్యకరమైన విషయం ఒక పాత్ర మాట్లాడుకుంటున్నదని మరచిపోయి రచయిత తన వ్యక్తిగత అక్కసును వెలిబుచ్చుతాడు.

ఏమైనా రచనల్లో వ్యక్తిగత ద్వేషాలు చెప్పడం అంత మంచి సంప్రదాయం కాదు.

రచయిత ఒక చోట ఒక పాత్రద్వారా నమ్మేవాళ్లకీ, అటూ ఇటూ ఊగేవాళ్లకీ, రచయిత వాళ్లవైపే వున్నాడు. అన్న భావాన్ని కలిగించి, నెమ్మది నెమ్మదిగా అట్నుంచి వాళ్లని ఇటుపైపుకి తీసుకురావడం మంచిదని నా నమ్మకం అని, మరోచోట మనిషినీ, మానవశక్తినీ, పైన్నునీ నిజాయితిగా నమ్ముతూ అంటున్నాను అని అంటాడు. ఈ పుస్తకాన్ని పూర్తిగా చదివిన పాఠకులు రచయిత ఆశయం

ఎంతవరకు నెరవేర్చాడో, అతడి నిజాయితీ ఎంతో సులభంగా గ్రహించవగలరను కుంటాను

సంయుక్త సమీక్ష

ఈ సమీక్షలో ఈ రచనలపై వచ్చిన కొన్ని విమర్శలకు (అనుకూలంగా, వ్యతిరేకంగా వచ్చిన వ్యాఖ్యలు) నాకు న్యాయంగా తోచిన సమాధానం నా స్థాయిలో ఇవ్వాలను కుంటున్నాను.

1) ఈ సీరియల్స్ (రచనల) లో అడవాళ్ళు చదవకూడనివి చాలా వున్నాయి. మరి వాటిని దాటేసారో, 'సరిపెట్టుకున్నారో' తెలియదు. విజ్ఞాన దాయకమైనవని అంటున్నారు కదా, ఇటువంటి సినిమావస్తే, అందులోనూ ఈ ఘట్టాలేవుంటే, వాళ్ళ చిన్నపిల్లలను ఆ సినిమాలకు వెళ్ళడానికి అంగీకరిస్తారా? అసలు వాళ్లే వెళ్లి చూడగలరా?

2) ఒక సాటి తెలుగువాడు పైకి వచ్చేస్తున్నాడని ఏడుపుకాదు, ఒక తెలుగువాడు ఇన్ని లక్షలమంది సాటి అమాయకపు తెలుగువాళ్లనీ అతి తెలివిగా మోసం చేస్తున్నాడే అన్న బాధ, ఆవేదన.

3) ఈ రెండు రచనల్లోనూ పాత్రలు 'ఆడుగు వెనక్కి' (అప్రయత్నంగానే) కనీసం ఏభైకిపైగా సార్లైనా వేసివుంటాయి ఈ రచనలు చదివినవాళ్ళు తప్పకుండా వెయ్యి

సంవత్సరాలు తమ ఆలోచనలనే అడుగులని వెనకిస్తాయి.

4) ఈ రచనలనిండా స్త్రీ పాత్రలు వీరున్నప్పుడల్లా కెవ్వు కెవ్వున అరుస్తూ ఉంటాయి. ఇకముందు అదో ఫాషను (కెవ్వున అరవడం) అయిపోయినా ఆశ్చర్యపోనక్కరలేదు.

5) అసలు రచయితకు క్షుద్ర విద్యల పట్ల ప్రేమ శాస్త్ర విజ్ఞానం పట్ల ద్వేషం ఎందుకో తెలియదు. కంప్యూటర్ బిమ్స్‌కు అరత్యాంగ విద్యకు పోలికలు చెప్పడ ద్వారా రచయిత అన్ని క్షుద్రవిద్యల వెనుకా సైన్సు ఉందని నిరూపించడమో లేక సైన్సుకి మూలం క్షుద్ర విద్యలే అని నిర్ధారణ చేయడమో రెంటిలో ఏదో ఒక ఉద్దేశాన్ని కలిగి ఉన్నాడనిపిస్తుంది.

6) విజ్ఞానశాస్త్ర రహస్యాలు తెలిసేయని ఒకరన్నారు. వాటి వుపయోగం ఏమిటి? పొటాషియం సైనేడ్ వుపయోగం ఏమిటి? ఎదుటి వాడిని చంపడానికే అని తెలుసుకోగలం ఈ రచనద్వారా. ఈ రచనలో వివరించిన శాస్త్ర విజ్ఞానమంతా ఇతరులను చంపడానికే: దీనివల్ల తెలుసుకునేదేముంటుంది. సమాజానికి మంచిచేసే విజ్ఞాన మేమీలేదు వీటిలో.

7) కొందరు గిట్టనివాళ్ళ రేపిన తుఫాను. మూర్ఖంగా రంగుటద్దాలతో చూసిచేసే విమర్శలని ఒక విమర్శవచ్చింది.

నా విమర్శ చదివితే అటువంటిది కాదని గ్రహిస్తారని భావిస్తాను.

8) అదిగో పులి - ఇదిగో తోక విమర్శ అసలేకాదు నాది.

9) కుటుంబగాధా రచన ఇదిఅని మరొక విమర్శ ఈ రచనల్నికుటుంబగాధారచనలని అంటే అసలైన కుటుంబగాధారచనల్ని అవమానించి నట్లవుతుంది. ఈ రచనలో పేరుకు ఒక కుటుంబం వుంటుంది. ఆ కుటుంబ సభ్యుల్లో ఒకరికి రోగం వస్తుంది. ఆ రోగి ఇంట్లోనే, ఆస్పత్రిలోనో బెడ్ మీదే వుంటుంది ఆ పాత్రని రక్షించడంకోసం కొంతమంది స్మశానాలమ్మట పడతారు, మరి కొంతరు ఆ స్పత్రమ్మట పడతారు. వీటుంటే మధ్యలో దారుణాలు, మానభంగాలు, హత్యలు (చేతికి ఎవడు అందుబాటులో వుంటే వాడిని హత్య చేయడం.) చివరకు సుఖాంతం. తర్వాత అన్ని పాత్రలూ కుర్చీలు వేసుకుని తీరిగ్గా చర్చించుకుని దీనికిది కారణం అనుకుని ఎవరికి వారే తలోముగింపుకు ఏస్తారు. ఒకవైపు స్మశానం, మరొకవైపు ఆస్పత్రి తప్ప వేరే ఏమీలేని ఈ రచనలు కుటుంబగాధా రచనలు ఎలా అవుతాయి?

10) ఇన్‌ఫ్రాసానిక్ తరంగాలు, కంట్లో లేసర్ బిమ్ము సృష్టించడం అసాధ్యం (8_10_81. 11, 1) అని ఒక త్రిద్వారా చెప్పించడాన్ని బట్టి, అటువంటివి ఉన్న ఈ రచన ముమ్మాటికి కాల్పనిక సాహిత్యమే.

11) "దెయ్యాల మీదా భూతాలమీదా నవలలు వ్రాసి పబ్బం గడుపుకునే ఈ నవలా రచయిత లాటి రచయితలూ ఎప్పుడూ ఉంటారు" అని రచయితే స్వయంగా (10-7-80, 41, 3 - తులసిదళంలో) ప్రకటించుకోవడాన్ని బట్టి ఇది ప్రద్రసాహిత్యమే.

12) రచయిత వ్యాఖ్యాత కూడా, తన అభిప్రాయాలను ప్రకటించకుండా జాగ్రత్త పడతాడని ఒకరు వ్యాఖ్యానించేరు. ఎంతటి పరిణతి చెందిన వ్యాఖ్యాతో, తన అభిప్రాయాలను ప్రకటించకుండా రచయిత ఎంత జాగ్రత్త పడ్డాడో ఈ పుస్తకం వివరిస్తుంది.

13) కొన్ని సంఘటనలు జుగుప్స కలిగించేవి ఉండవచ్చు ఇది రచయితే తెల్వారు కదా అని ఒకరన్నారు. ఈ సమర్థన హాస్యాస్పదంగా ఉంది. ఎదుటి వాడితో నిన్ను కొడితే దెబ్బ తగుల్తుంది, పన్నే రక్తం కూడా రావచ్చు, స్పృహ కూడా తప్పవచ్చు అని వెంటనే బలంగా కొడ్తే ఈ రకపు వాదన ప్రకారం దెబ్బతిన్నవాడు ఏమీ అనకూడదు.

14) ఎన్నో పుస్తకాలు చదివి, అనేక ప్రాంతాలు సందర్శించి రాసిన రచనన్నారు మరొకరు. ఇందులో గొప్పతనం ఏముంది, ఏ రచనకైనా ఆ రెండూ తప్పనిసరే.

15) ఈ నవలలు అత్యధికంగా అమ్ముడు పోయే మన్నారు. మంచి చెడులకు కొలబద్ద పాపులారిటీ ఎన్నటికీ కాదు.

16) ఇందులో వైద్య విజ్ఞానం (మెడికల్ ట్రీట్‌మెంట్) ఎందుకూ పనికి రాలేదు. హిప్నాటిజం ఎందుకూ పనికి రాలేదు. ఈ రచనల్లో రెండుసార్లూ సుఖంతమైన మలుపులు జయదేవ్ పాత్రద్వారా జరిగినా అవి ఆ పాత్ర యొక్క సమయస్ఫూర్తి వల్లనే. ఆతడి విద్యవల్ల మాత్రం కాదు. ఇక ఎలక్ట్రానిక్ విజ్ఞానం, ఎదుటి వాడిని ఎంత దారుణంగా చంపవచ్చునో మాత్రమే తెలియజేస్తుంది. ఈ మూడూ పాఠకులపై క్రీవంగా ప్రభావాన్ని చూపుతాయి. వీటి పరిణామాలు భవిష్యత్తులో ఎలా ఉంటాయో ఊహించుకుంటేనే ఆందోళన కలిగిస్తున్నాయి.

17) ఈ రచనలు చదివిన తర్వాత ఎవరూ డాక్టరు అవలేరు, హిప్నాటిస్ట్ కాలేరు, ఎలక్ట్రానిక్ నిపుణులు కాలేరు, కాని.....చెప్పకూడదు గాని ఏవరైనా భూత వైద్యం షాపు పెట్టుకోవడానికి కావలసినంత వివరణ ఈ రచనల్లో వివరించబడింది.

18) నవభారత్ బుక్ హౌస్ వారు తమ వ్యాపార ప్రకటనలో తులసి రచనని "క్షుద్రశక్తులపై ధ్వజమెత్తి, ప్రత్యక్షరంలోనూ హేతుబద్ధమైన ఆలోచనల్ని రేకెత్తించి, సమాజాన్ని మూఢనమ్మకాల్లో పొత్తచీకు తింటున్న భక్తుల ఆటకట్టించిన యువతరం విజయగాథ" అని వర్ణించారు. తులసిలో రచయిత నిజానికి ఎవరిపై ధ్వజమెత్తాడో. ప్రతి అక్షరంలోనూ ఎంత హేతుబద్ధత ఉందో, సమాజాన్ని మూఢ నమ్మకాల్నించి ఎంత వరకు నిరోధించిందో. ఎవరి

ఆట కట్టించిందో, విడిగా నేను ఇక్కడ తిరిగి పేర్కొన వలసిన ఆవసరం లేదు. క్షుద్రశక్తులకు, వాటిపై జీవనం సాగించే కొద్ది స్వార్థపరులకే రచయిత వత్తాసు పలికిన విషయం బుద్ర ఉన్న ప్రతివాడికీ తెలుసు వ్యాపారం పేరుతో సత్యాన్ని దాచలేరు. అ సత్యాన్ని సత్యంగా ప్రచారం చేయలేరు.

19) నవభారత్ బుక్ హౌస్ వారే యండమూరి వీరేంద్ర నాథ్ నవల లన్నిటిపై వ్యాఖ్యానంగా, 'ఏ పిచ్చి శృంగారం. యే ఆశ్లీలం, యే అవినీతి, యే అసభ్యత, ఎవరి మనసూ యే వికలత్వం చెందకుండా మంచి ఆలోచనలవైపు మళ్ళిస్తూ మిమ్మల్ని ఆలోచింపజేసి అనందింపజేసే ఈ నవలలు ప్రతి యింటికీ ఆనందతోరణాలే!' అని కూడా తమ వ్యాపార ప్రకటనలో ప్రకటించారు. వీరేంద్రనాథ్ మిగతా రచనల సంగతి నాకు తెలియదు గాని, ఈ విశేషణాలు మాత్రం ఈ రెండు రచనలకు వర్తించవని ధైర్యంగా చెబుతున్నాను. ఈ నవలలు ఇళ్ళలో ఉంచుకోవడం సిగ్గుచేటు.

20) ముందు జీవితం ఆనేది ఉంటే ఆప్పటికీ ఇటువంటి రచనలే సాగుతూంటే అంధ్రుడనని, అందునా తెలుగు వాడివని మాత్రం చెప్పుకోను.

ఆధారాలు

1) ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికలు

2) దానిలోని యండమూరి వీరేంద్రనాథ్ రచనలు
(ఆ) తులసిదళం (ఆ) తులసి
3) తులసిదళం, తులసిలపై చర్చ
4) పత్రిక వారి కొన్ని ప్రకటనలు

ప్రేరణ - కె. జ్యోతి

ఋషి

(గమనిక :- వాక్యం చివరి అంకెలు పేజి నంబర్లను తెలియజేస్తాయి.)

* ప్రకాశం ఈ కథలో హీరో కాదు, ఈ కథ ప్రకాశానికి సంబంధించినది అంతే - 8వ పేజీ, అని రచయిత అంటే 'అయితేసరే' అని పాఠకుడు తలూపి ఊరుకోవాలి.

* పంతొమ్మిదో ఏట ఎంత అమాయకంగా బ్రతికేస్నేను అని 6వ పేజీలో రచయిత స్వయం జీవితాన్ని వర్ణిస్తాడు. అయితే 86 పేజీలో ఒక పాత్ర అమాయకత్వం ఒక క్వాలిటీ కాదు. ఆ మాట కొస్తే అమాయకుడు అంటూ ఈ ప్రపంచం లో ఎవరూ లేరు అంటుంది.

* తెల్ల చీరమీద ఎర్ర జాకెట్టు మ్యాచ్ అవలేదు. కొంచెం పొట్టి అవటం వల్ల రెండు జడలు ఆమెకి అంతగా నచ్చలేదు ఇటువంటి చిన్న విషయాలు ఆమె గుర్తించదు - 10 అసలా పాత్రచేత అడ్రసు కట్టించింది రచయితే కదా!

* తన మామయ్య రిటైరయ్యే సమయానికి తనకి ఉద్యోగం రాకపోవటం, దొరికిన టెంపరరీ ఉద్యోగాలు ఎప్పుడు ఊడతాయో అని దినందినం భయపడటం అంతా వరుసగా జ్ఞాపకం వచ్చాయి ఆతనికి - 14.

యాభైవీళ్ళు రాకుండనే రిటైరయ్యే ఉద్యోగాలు వీమిటో! యాభైవీళ్ళు అన్న విషయం కింది వాక్యం వల్ల తెలుస్తుంది.) యాభై వీళ్ళుస్తున్నా ఇంకా చిన్న పిల్లాడిలా ఏటా పెళ్ళిలు - 13 (ఇది పనిమనిషి అన్న మాట.)

* చిన్న ఆత్మవంచనతో ప్రకాశం కారు ఎక్కాడు - 21 తన పాత కాలేజీ ఫ్రెండ్ కారులో ఎక్కడం ఆత్మవంచనా?

* "....సీతని పెళ్ళాడ వలసిన బాధ్యత నా మీద వుండగా నిన్నెలా ప్రేమించగలను?" - 22 అంటే మరొకరికీ భార్య అయిన స్త్రీని ప్రేమించాలనే ఉందన్నమాట.

* ఇక ఇంటికేనా?....ఇక....ఇ....క! - 24 ఇంతగా అక్షరాలను విడగొట్టాల్సిన ఘోరం వీమీ జరగలేదు.

* మనిషి పతనం కాకుండా ఈ వ్యవస్థలో వీది రక్షిస్తుంది? అని రచయిత 31 వ పేజిలో ప్రశ్నిస్తాడు. మానసిక స్థైర్యం ఉంటే ఉన్నత శిఖరాల నందు కోవద్ధని అనేకమంది ప్రఖ్యాత వ్యక్తుల జీవిత చరిత్రలు చాటుతున్నాయి.

* చాలాసార్లు రచయిత విప్లవం, విప్లవం అంటాడు. అసలీ రచయితకి 'విప్లవం' అన్న పదానికి అర్థం తెలుసా?

* వ్యవస్థ మారితే లాభంలేదు. భావవిప్లవం రావాలి. రాదు, ఈ వ్యవస్థలో రాదు ఎలా వస్తుంది? నా తండ్రికి హాస్పత్రిలో మందు యిప్పించాలన్నా, నా కొడుకుని స్కూల్లో చేర్పించాలన్నా, నా కుటుంబ భవిష్యత్తు నిరాటంకంగా సాగాలన్నా డబ్బు కావాలి - 31 అని రచయిత ప్రకాశం ఆలోచన్ల మధ్యలోదూరి తన సొంతగోడు చెబ్తాడు. రచయిత రాతలనుబట్టి భావవిప్లవం రానంతవరకు డబ్బుకోసం లంచాలను తీసుకోమని చెప్పినట్లుగానే అరం వస్తుంది. ఈ రచనలో 'హిరోకాని హిరో' ప్రకాశం చేత కూడా లంచం తీసుకునేటట్టుచేసి జీవితంలో రాజీపడేటట్టు చేసేడు. వాస్తవంగా చూస్తే ప్రభుత్వం అవినీతిపరులు లంచగొండి అధికారులపై కఠినచర్యలు తీసుకుంటూంది.

తప్పు:

ప్రకాశం చాలా నెమ్మదిగా భోంచేయసాగేడు. బాగా ఆకలిగా ఉండడంచేత ఆతనికి రుచి తెలియటంలేదు - 81

బాగా ఆకలిగా ఉన్నప్పుడు మెల్లిగా ఎవరూ తినరు.

* అది ప్రకాశం జీవితంలో నాలుగోవంతు - 105

జీవితంకాదు జీతం అనిఉండాలి.

* కుమార్ కాగితంలోంచి విడివడిన సుజాత ప్రకాశాన్ని చూసి కెవ్వున వేసిన కేక గుండెల్లో ప్రతిధ్వనించి నిశ్శ

బ్ద ంలో కలిసిపోయింది - 153 కాని, అంతకుముందు -

"…. నా మీద కొంచెం సానుభూతి చూపించుచాలు. ఆ ఆలంబనతో ఒకజీవితకాలం బ్రతికేస్తాను" సుజాత చప్పున చేత్తో అతని (మాణిక్యాలరావు) నోటిని మూసేసింది. వర్శించటానికి సిద్ధంగావున్న కళ్ళు గట్టిగా మూసుకొని అతని గుండెలోకి తలదాచుకొంది. అమే గుండెల్నిండా అతనిపట్ల ఏదో తెలియని ఒక ఆత్మీయత నిండిపోయింది- 98 - 99

రచయిత తన చేతిలో పాత్రలు ఉన్నాయని, వాటితో చేయరాని పనులుకూడా చేయిస్తాడు, వాటి వ్యక్తిత్వాలకు బిన్నంగా.

ఇస్మాయిల్ వయస్సెంత?

(అ) అతని వయసు నలభై యాభైకి మధ్యపుండొచ్చు - 29

(ఆ) అనుభవంతో పండిపోయిన ఆ యభైవీళ్ళ వృద్ధుని ముఖంలో ఎదో చెప్పలనే భావాన్ని తొక్కి పెట్టడం కనిపించింది - 101 ఒక్కరోజులో ఐదేళ్ళు పెరిగాడా ఇస్మాయిల్! అనే అనిపిస్తుంది ఈ కింది సంభాషణవల్ల.

ప్రకాశం నవ్వి "నేను ఈ రోజొకూడా వస్తానని ఎలా అనుకొన్నారు!" అన్నాడు.

"అదేమిటి గురూగారూ - ఒకసారి వచ్చాక మళ్ళీ రాకుండా ఉండటమే" - 101

దీనిని బట్టి మరుసటిరోజే తిరిగి ప్రకాశం కార్నవాల్‌కి వెళ్లినట్టు తెలుస్తూంది.

సీతతో ప్రకాశానికి పెళ్ళయిందా?

(అ) పద్దెనిమిదేళ్ళ క్రితం సీతతో తనకి పెళ్ళయిపోయింది - 52

(ఆ) ఈ ప్రిన్సిపుల్స్‌తో తన కాబోయే భార్య దృష్టిలో ఎదగ్గలడా తను - 55

(ఇ) తన కాబోయే భార్య సంతృప్తికోసం - 64

చాలా వాక్యాలు పొంతన లేకుండా ఉంటాయి. వాటి ద్వారా రచయిత ఏం చెప్పదలచుకున్నాడో, ఏం చెబుతున్నాడో అర్థంకాదు.

ఏమిటి వాక్యం?

అనుభూతిని ఆవేశం డామినేట్‌చేసి, కోరిక - పెక్స్ - వల - శవం - వక్షం - అమ్మ - జ్వాల - ముసుగు - చీకటి - కోరిక - నలుపు - 82

* అప్పుడు నేను వేయి నేనులుగా ఈ విశాల విశ్వం అంతా వ్యాపించి....అహం బ్రహ్మస్మి....కుర్చీలో కూలబడ్డాడు - 154

వాక్య నిర్మాణం అసంబద్ధంగా ఉంది. ఇక్కడ నేను

అనేపదం ఎందుకొచ్చిందో. ఆర్థంకాదు, వర్ణన ప్రకాశాని
ధ్యాత్మే.

ఘోర విషయమా?

ఇంకొన్నాళ్లకి సీతతో తనకి పెళ్లవుతుంది. దేముడు
కూడా ఆపలేడు - 90

అనౌచిత్యం

మహాత్మాగాంధీకి దేశసేవలో ఎంత మనశ్శాంతి లభిం
చిందో అంతే శాంతి అపని మనవడికి తాగుడులో లభించి
వుండవచ్చు - 136

ఇది వాస్తవ ప్రపంచంలోని గౌరవ ప్రదమైన
వ్యక్తుల్ని అవమానించడమే.

రచయిత వీరేంద్రనాథ్ దృక్పథంలో స్త్రీ

* గుమ్మంలో నిలబడి రోడ్డుమీద వచ్చేపోయే జనాన్ని
చూస్తుంది సీత. పనంతా పూర్తిచేసి మొహం కడుక్కుని
పౌడరు వేసుకొని సీటుగా తయారయింది. ప్రకాశం కోసం
కాదు, రిలాక్సేషన్ కోసం. వచ్చేపోయే జనాన్ని చూడడంలో
వుండే రిలాక్సేషన్! - 9 - 10.

* 'ఇంకొకరి కోసమని నేనెందుకు నా ఇష్టాన్ని త్యాగం
చెయ్యాలి' అన్న ఆలోచనల పంథా ఆమెది .. సగటు
తెలుగు అడబడుచు - 10.

* అంతలో రోడ్డుమీద వస్తూన్న నేరోపాంటు కుర్రవాడు తననే చూస్తున్నాడని గ్రహించి కళ్లు చిట్లిస్తూ గుమ్మం చాటుకి తప్పుకొంది. ఆ తరువాత చాలా క్యాజువల్‌గా తలుపు చాటునుంచి ఆతనింకా ఇటుపైపే చూస్తున్నాడా లేదా అని గమనించింది - 10.

* బ్రతికే అరవై ఏళ్ళ జీవితంలోనూ సాధ్యమైనన్ని అనుభవాన్ని పిండుకోవాలని మనుష్యులు చేసుకొనే ఆత్మ వంచన చాలా అందంగా ఉంటుంది. తను గెల్చిన కాలేజీ అమ్మాయిలూ, తలుపు చాటు స్త్రీలు, పని మనుషులు - అందరూ తన జీవనయాత్రలో మజిలీలనీ, తను బాటసారిననీ అనుకొని గర్వపడే బాపతు మనిషి పరంధామయ్య - 13. (తలుపు చాటు స్త్రీగా సీతను ముందు పేజిలో వర్ణించడం జరిగింది, ఆ స్త్రీ (పరంధామయ్య కూతురు) పరంధామయ్య జీవన యాత్రలో మజిలీ అనడం అసందర్భం అని పిస్తుంది.)

* ఆడవాళ్ళద్దర్లో ఒకామె కాలుగాలిలో విసురుతూ గిరగిరా తిరగసాగింది. ఇంకోఆమె స్టేజి పుట్‌లైట్సుదగ్గర గెంతుతూ మోకాళ్ల దగ్గర పడికిలి గుప్పెట్లో మెలిపెట్టి కొద్దికొద్దిగా పైకి ఎత్తసాగింది. విజిల్స్ ఎక్కువయ్యాయి. జనంలో హుషారు చూసి డోలువాడి ఉత్సాహం ఎక్కువైంది. వాడూ పుట్‌లైట్సు దగ్గరకొచ్చి డోలు వాయిస్తూ ముందుకి వెనక్కి ఊగసాగేడు. వాడిని కవ్విస్తున్నట్టు ఆమె మరింత

కాలు పైకెత్తసాగింది. పుట్‌లైటు నీడలు ఆమె కొళ్ళ సందుల్లో అస్పష్టంగా నాట్యం చేస్తున్నాయి. జనం కలకలం తగ్గింది అందరూ - తమ జన్మరహస్యం చూడటానికి ఊపిరి బిగపట్టి వున్నట్టు నిశ్శబ్దంగా ఉంది ఆడిటోరియమ్. - 40.

సాహిత్యం పేరుతో ఎంతచెడుగును పాఠకులకు అందిస్తున్నారో పై వర్ణన చదివితే అర్థం అవుతుంది,

ఒకసారి 'ఈనాడు'లో వ్యతిరేక వెల్లువలో కొట్టుకు పోయిన బిల్లు' అనే శీర్షికతో వార్త పడింది. ఆ వార్త సారాంశం ఇలా ఉంది.

హైదరాబాదు, జూలై 21 (న్యూస్ టుడే) : ఆంధ్ర ప్రాంతంలోవున్న ఎమ్యూజ్‌మెంట్ పార్కులను తెలంగాణాకుకూడా విస్తరింప చేసేందుకు అనుమతించే బిల్లును మున్సిపల్ శాఖామంత్రి శ్రీమతి ఐ సరోజినిపుల్లారెడ్డి నిన్న విధాన సభలో ప్రవేశపెట్టి వెంటనే ఉపసంహరించుకున్నారు. అంతేకాక ఆంధ్రప్రాంతంలో కొనసాగుతున్న పార్కులను మూసివేసేందుకు కూడా ప్రయత్నం చేస్తామని ఆమె సభ్యులకు హామీ ఇచ్చారు.

ప్రతిపక్ష సభ్యులు ఈ బిల్లును తీవ్రంగా విమర్శించారు. వినోదం పేరుతో యువకులను తప్పుదారి పట్టించే ఎమ్యూజ్‌మెంట్ పార్కులను నిషేదించవలసింది పోయి వాటిని తెలంగాణా ప్రాంతానికి కూడా విస్తరింపచేయడం

మంచిది కాదని శ్రీ కొరటాల సత్యనారాయణ (సి పి.యం.) అన్నారు.

సమైక్యత పేరుతో ఆంధ్రప్రాంతంలోని చెడును తెలంగాణాకు విస్తరింపచేయడం సబబు కాదని శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (జనతా) అన్నారు. ఎమ్యూజిమెంటు పార్కులను పాపకూపాలుగా వర్ణిస్తూ వాటిని రద్దుచేయడానికి బదులు విస్తరింపచేయడం ఘోరంఅని, ఆ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని అయన కోరారు.

ఈ పార్కులవల్ల యువకులు చెడిపోతుంటే, తల్లిదండ్రులు బాధపడుతుంటె మంత్రికి తెలియదా అని శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (బి.జె.పి.) ప్రశ్నించారు.

ఈ పార్కుల ఫలితంగా స్త్రీలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వీటిని రాష్ట్రంలో ఎక్కడా అనుమతించవద్దని శ్రీమతి డి. ఇందిర (కాంగ్రెస్-ఐ) కోరారు.

సభ్యుల ప్రసంగాల తర్వాత శ్రీమతి సకోజినీ పుల్లారెడ్డి లేచి సమాజానికి చెడుగా వుందని సభ్యులు భావించినందు వల్ల బిల్లును ఉపసంహరించుకుంటున్నానని చెప్పారు.

ఈ విధంగా ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఎమ్యూజ్‌మెంట్ పార్కులను మూసివేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. కాని ఈ విధమైన రచనలని నిలుపుచేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొలేదా?

* వరుస మధ్యలో వున్న ఆమ్మాయి ఎందుకో అతన్ని ఆకర్షించింది. ఆంటే అందంగా వుందని కాదు అప్పటి వరకూ అతన్నే చూస్తూ, అతను చూసే సరికి ఆ అమ్మాయి కళ్ళు తిప్పేసుకుంది-48 తిరా అ పేరా చివర ఆ అమ్మాయి ఆరోక్లాసో ఏడోక్లాసో చదువుతున్నట్టు చెబుతాడు రచయిత, ఎందుకో ఆ అమ్మాయి అతన్ని ఆకర్షించింది అన్నదీ తప్పే. ఎందుకంటే ఆ పాప అతనికి తెలుసునని పేరా చివరలో చెబ్తాడు. ఇటువంటి దౌర్బాగ్యం ఏ ఇతర రచయిత రచనలలో నేను చదువలేదు.

* "ఇదయిన తరువాత - ఈ బార్‌కి ఎదురుగా వుంగొక లాడ్జి అక్కడికి వెళ్దాం....."

"ఎందుకు?" అక్చర్యంగా అడిగేడు ప్రకాశం. "ఇక్కడ మనం యిచ్చే డబ్బులో సగం యిస్తే ఇంకా నగ్నంగా కనబడే అమ్మాయిలు అక్కడుంటారు....." - 73

* చీరాకీ జాకెబ్బుకి మధ్య, సముద్రపు తీరానే స్థిరంగా నిలబడి యుగయుగలుగా ఆ అలల తాకిడికి సున్నిత్వాన్ని ఆపాదించుకొన్న కొండరాళ్ళ నునుపు సెక్స్ కాదు, ఉద్విగ్నత - 82.

* ఎదురుగా వస్తూన్న ఒక కాలేజి అమ్మాయి పుస్తకాలు ఆలవోకగా సర్దుకొని, ఆతని వైపే కన్నార్పకుండా చూస్తూ దాటి వెళ్లిపోయింది. అతను మాత్రం ఎటుచూడకుండా తలవంచుకొని ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాడు. - 8

* సీత దగ్గరో లేదని తెలిసినప్పుడు పోరపాటున పై ట జారినట్టు నటించే సుబ్బులు స్థనాలపై పు క్షణం నేపు - క్షణం మాత్రమైతేనేం? చూడకుండా కళ్ళనేలా ఆప గలడు? - 62.

* ఒక అమ్మాయి అబ్బాయితో గంటల తరబడి మాట్లాడినా, తాకినా - ఆ అమ్మాయి శీలం కోల్పోయేనని అనుకోదు, ఎందుకంటే అమ్మాయిల దృష్టిలో శీలం అంటే ఫిజికల్ కాంటాక్టు ఒకటే - 71,

రచయిత దృష్టిలో స్త్రీ మరొక పురుషునితో మాట్లాడితే చాలు శీలం కోల్పోయినట్లే, ఎంతటి నీచమైన అభిప్రాయం?

* అదిగో అవిణ్ణి చూడు. జారిపోతున్న స్థనాల మీద జారిపోతున్న నైలాన్ చీర వెనుక బిగించి కట్టిన మాసిన బ్రాసరీ - పుగవాళ్ళ వీక్‌నెస్, మీద ఆడుకొని డబ్బు సంపాదించే మనిషి. - 70

* ఇలాంటి వాళ్ళు బాళ్ళలోనే కాదు, పవిత్రమైన పురాణ కాలక్షేపం వినటానికి వచ్చిన ఆడవాళ్ళలో కూడా వుంటారు. - 70

వీటిన్నిటిని బట్టి ఈ రచన చేసిన రచయితకు స్త్రీ లంటే గౌరవభావం ఉన్నట్టు కనపడదు.

* రచయిత అనవసరంగా కథలో ప్రవేశించి 'రచన' కుండ వలసిన కసీస సాయిని కూడా తగ్గిస్తాడు.

(అ) మొన్న ఇదే పెళ్ళికి తను సుజాత కారులో ఉన్నాడు. నిన్న కుమార్ తో కలిసి బార్లో - ఈ రోజు గుడిలో - రేపు - ?

(తెలీదు - యెందుకంటే ఈ రాత్రితో ఈ కథ అయి పోతుంది.) - 138

(ఆ) "క్షమించాలి, ఈ కథలో హీరో కుమార్ కాదు, మీరే" అన్నాడు వినయంగా. "మీరెవరు?" ఈ కథా రచయిత" - 172.

(ఇ) (చదువరీ! కుమార్, అనూరాధల బీచ్‌లో సల్లాపముల గురించి తరువాత చదువు కొనెవము ముందు అప్పారావుని పరిశీలిద్దాం) - 181

* చాలా చోట్ల సెక్స్ విషయాలు విపరీతంగా వివరించ బడ్డాయి. ఇది సభ్యతఉన్నవాళ్ళు చదవదగ్గ పుస్తకం కాదు.

* చెడిపోవడం కూడా అందరికీ చేతకాదు, ఆదీ ఒక ఆర్ట్! - 158

చెడిపోవడం ఆర్ట్ కాదు. తలా, తోకలేని చిత్ర రచనల ద్వారా పాఠకులలో వివేచనాజ్ఞానాన్ని అణగదొక్కి పెడ మార్గాన్ని పట్టించి డిగొట్టడం ఒక పెద్ద ఆర్ట్.

ఆధారం

యండమూరి వీరేంద్రనాథ్ రచించిన "ఋషి".

(తృతీయ ముద్రణ)

ప్రచురణ : నవభారత్ బుక్ హౌస్,

ఏలూరు రోడ్డు, విజయవాడ - 2.

పేజి	లైను	సవరణ
5	1	పాఠకులను
6	11	2-10-80
7	8	కనిపించింది
8	1	పైడితల్లిని
8	4	(11-0-80, 44, 3)
9	4	పోస్తున్నారో
13	16	భాపమేమిట?
14	5	2 - పెద్ద అంకె
15	4	(చేతబిడేమోననే అనుమానం)
		చిన్న అక్షరాలుగా చదువుకోవాలి.
16	3	ఎవరైనా మనసులో చెడుగా ఆలోచించి
		పైకి మంచిగా నటించవచ్చు కాని,
		మనసులో మంచిగా ఆలోచించి పైకి
		చెడుగా ప్రవర్తించే వాడు ఎవరూ
		ఉండరు.
17	6	బాణామతి
17	9	ఘర్షణ
17	9	(18-12-80, 60, 1)
17	21	సాగిపోయింది

70 సవరణలు

పేజి	లైను	సవరణ
18	3	జెనన్
18	16	సైస్సుపై
18	23	పనేది చేయలేదు
19	5	విలువ లేదనేగా:
19	14	చిలక పలుకులు
19	17	చూసి
19	18	అనిపించింది
20	5	వున్నవా
21	9	పన్నేండేళ్ళ
24	10	పిళ్లై
25	9	పీకుక్
25	19	ట్రాన్స్‌లో
26	7	మోడరన్ థింకింగ్ అలవడింది
28	15	గొయ్యి తీసి
29	4	విషయం
29	20	వాక్యాలకు
30	8	అవమానించినట్లయింది.
31	5	పురుషత్వాన్ని
31	22	ఇవేనా

పేజి	లైను	సవరణ
34	20	తను
35	4	(25_6_81, 22, 2)
39	1	(1_10_81)
39	16	అన్వేషించాలంటే
40	3	కుదించుకుపోతుంది
40	16	అంటే ఆపరేషను మేటరు చదివావా అనా? ఆపరేషన్ సిక్స్ పూర్తిచేసేవా అనా?
41	1	దారుణాలు
42	6	ఆడా?
55	19	వొల్చుకు
57	20	ఆ డ్రస్సు
58	7	వీళ్ళొస్తున్నా
60	5	వర్షించటానికి
61	14	వీమిటీ వాక్యం?

పైన ఇచ్చిన సవరణలు అసలు విషయాన్ని అర్థం చేసుకోవడంలో ఆటంకంగా ఉన్నందున ఇక్కడ సవరించాను. మరికొన్ని చోట్ల అనవసరంగా దీర్ఘాలు, అవసరమైనచోట దీర్ఘాలు లేకపోవడం జరిగాయి. వాటిని సహృదయులైన పాఠకులు సరిపెట్టుకుంటారని ఆశిస్తున్నాను. నిజాయితీగా రాసిన ఈ పుస్తకంలోని ఈ తప్పులకు మన్నిస్తారని ఆశిస్తున్నాను.

Blank Page

74

75

MaNaSu Foundation - Check List

Book Number	CP-03-C-156
Front Cover	Yes
Back Cover	Yes
Blank Pages	CT, 73
Missing Pages	NO
Remarks	—